/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
16-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 161
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


జ్యేష్ఠ మాసం, శుక్రవారం, తిథి : త్రయోదశి ఉ.08.40 వరకు, నక్షత్రం: కృత్తిక , మ : 03.07 వరకు, వర్జ్యం: తె.07.59-09.40 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.22-09.14 వరకు, రాహుకాలం: ఉ.10.39-12.16 వరకు



## బిపర్ జాయ్ బీభత్సం


ఈదురుగాలులతో కూడా వర్ష బీభత్సం

జామ్‌నగర్‌లో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి

ప్రజలను రక్షించేందుకు రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

అహ్మదాబాద్, జూన్ 15 : బిపర్ జాయ్ తుపాన్ గుజరాత్ తీరాన్ని వణికిస్తోంది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్ జాయ్ తుపాను తీరం వైపు దూసుకొస్తోంది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది. జామ్‌నగర్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 5గురు ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్‌డిఆర్ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. 'తుపాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్‌కోట్‌లో 2 టీమ్స్, జామ్‌నగర్‌లో ఓ టీమ్ సిద్ధంగా ఉంది. వీటితో పాటు 45 రిజర్వ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశాం. ఇళ్లు ధ్వంసం కాకుండా చూడడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 36 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎన్డీఆర్ఎఫ్ వెల్లడించింది. సాయంత్రం ..మిగతా 2లో

# వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపిదే





హంద్రీనీవాల నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటా

కుప్పంలో ప్రతి ఎకరాకు నీరందించే బాధ్యత నాదే

వైసిపి అక్రమ పాలనకు అడ్డుకట్ట వేద్దామని బాబు పిలుపు

టిడిపిలో చేరిన కాంగ్రెస్ నేత సురేశ్ బాబు

క్యాంపెయిన్ ప్రారంభించిన టీడీపీ అధినేత

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యం

కుప్పం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రసంగం

కుప్పం, జూన్ 15 (మనం న్యూస్): వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. హంద్రీనీవా పూర్తి చేసి నీళ్లిచ్చే బాధ్యత టీడీపీదేనని ఆయన స్పష్టం ..మిగతా 2లో

ఒడెసాపై ఆగని రష్యా క్రూయిజ్

## దాడులు



వివరాలు.. 2లో



మతమార్పిడి వ్యతిరేక చట్టం

## రద్దుకు ఒకే

సావర్కర్, హెడ్గేవార్‌ల పాఠ్యాంశాల తొలగింపు

బిజెపి ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష

కేబినెట్‌లో పలు నిర్ణయాలకు ఆమోదం



## చంద్రబాబు కోసమే పవన్ ప్రయత్నాలు

ఒక్క చెప్పు తీస్తే రెండు చెప్పులు తీస్తాం

పవన్ కళ్యాణ్‌కు పేర్ని నాని ఘాటు హెచ్చరిక 2



## చల్లారని హింస..

మణిపూర్‌లో మంత్రి నివాసానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు

తొమ్మిది మంది మృతి.. మరో పది మందికి తీవ్రంగా గాయాలు 2

### మంచిమాట

అడ్డంకులకు కృంగిపోయేవారికి ఎప్పుడూ అపజయమే వరిస్తుంది. విజయం లభించాలంటే వాటినే అనుభవాలుగా మార్చాలి.

శుభోదయం

# మారుమూల ప్రాంతాలకు 4జీ సేవలు



ఒకేసారి 100 జియో టవర్లను ప్రారంభించిన సీఎం

భవిష్యత్తులో 5జీ సేవలను అప్‌గ్రేడ్ చేయనున్న జియో : సీఎం జగన్ 2



# నకిలీ మందులను అరికడదాం

డీజీ స్థాయిలో తనిఖీలు అవసరం.. ఔషధ నియంత్రణ శాఖ

జోనల్ కార్యాలయ ఏర్పాటుకు కేంద్రానికి లేఖ

సీజర్ కేసుల్లో పురోగతి ఉండాలి

సీఆర్ యూను బలోపేతం చేయండి

రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ బృందాల ఏర్పాటు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సాంకేతిక పరిజ్ఞానం

మంత్రి విడదల రజిని

అమరావతి, జూన్ 15 (మనం న్యూస్): ఔషధ నియంత్రణ శాఖపై సమీక్షఔషధాల క్రయవిక్రయాల్లో అవకతవకలు, నకిలీ మందులు, నాణ్యత లేని మందులు, మెడికల్ షాపుల్లో అక్రమాలను అరికట్టడం లాంటి అంశాలకు సంబంధించి డీజీ స్థాయిలో తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. ఔషధ నియంత్రణ శాఖకు సంబంధించి మంగళగిరిలోని ఏపీఐఐసీ టవర్స్‌లో ఉన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో ..మిగతా 2లో



## భవిష్యత్తులో ఏపీ నుంచి ఒక ఐపీఎల్ టీం

సిఎం జగన్‌తో క్రికెటర్ భరత్ భేటీ

క్రికెటర్ల సంతకాలతో కూడిన జెర్సీ అప్పగింత

అమరావతి, జూన్ 15 (మనం న్యూస్): సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఇండియన్ క్రికెట్ ప్లేయర్ కేఎస్ భరత్ కలిశారు. కేఎస్ భరత్‌ను ముఖ్యమంత్రి జగన్ అభినందించారు. టీం సభ్యుల ఆటోగ్రాఫ్‌తో కూడిన జెర్సీని ముఖ్యమంత్రికి బహూకరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో క్రీడలు, యువజన సర్వీసులశాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబురాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతీ ఏటా ఈ ఆటల పోటీలు నిర్వహించాలని ..మిగతా 2లో

# విశాఖలో కిడ్నాప్ కలకలం



ఆడిటర్ సహా ఎంపీ భార్య, పిల్లల కిడ్నాప్

రంగంలోకి దిగి రక్షించిన పోలీసులు

డబ్బుల కోసమే ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్

కిడ్నాప్‌లో రియల్ వ్యవహారాలు ఏమీ లేవు

వైజాగ్ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ

విశాఖపట్టణం, జూన్ 15 (మనం న్యూస్): వైఎస్ఆర్‌సీపీకి చెందిన విసాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భార్య జ్యోతి, కుమారుడు శరత్ చంద్ర, వారి ఆడిటర్ గన్నపనేని వెంకటేశ్వరరావు కిడ్నాప్ డబ్బు కోసం జరిగిదంటూ వైజాగ్ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ప్రకటించారు. ఇందులో రియల్ ఎస్టేట్ వివాదాలు లేవన్నారు. కిడ్నాప్‌పై ఎంపీ నుంచి ఫిర్యాదు వచ్చిన రెండు గంటలలోనే సెల్ ఫోన్ సిగ్నల్ ద్వారా కిడ్నాపర్స్‌ను పట్టుకున్నామని ప్రకటించారు. విశాఖ ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్‌కు స్థిరాస్తి వ్యవహారా లేమీ ..మిగతా 2లో



## విజనరీ కావాలా.. ప్రిజనరీ కావాలా

రాష్ట్ర భవిష్యత్ మీచేతుల్లోనే ఉంది

యువతలో ఒక లక్ష్యం తీసుకురావడానికే పాదయాత్ర

యువతతో ముఖాముఖిలో లోకేశ్

నెల్లూరు, జూన్ 15 (మనం న్యూస్): జగన్ పాలనలో అన్ని వర్గాలు నాశనం అయ్యాయని, అన్నింటికన్నా యువత తీవ్రంగా నష్టపోయిందని లోకేష్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మన రాష్ట్రానికి దార్శనికుడైన చంద్రబాబు కావాలో ఫ్యాక్షన్ నాయకుడు కావాలో ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యువత సరైన నిర్ణయం తీసుకోవాలని లోకేష్ ..మిగతా 2లో

# మారుమూల ప్రాంతాలకు 4జీ సేవలు

- డిసెంబరు నాటికి ఇంటర్నెట్ కనెక్టివిటీతో పాటు పెద్ద ఎత్తున మార్పులు
- రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఇంటర్నెట్ : సీఎం జగన్

తాడేపల్లి, జూన్ 15 (మనం న్యూస్) : డిసెంబరు నాటికి రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని ఆవాసాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీతో పాటు పెద్ద ఎత్తున మార్పులు రానున్నాయని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు 4జి సేవలు, 100 జియో టవర్స్ను క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్గా ప్రారంభించారు. దీంతో 209 మారుమూల ప్రాంతాలగ్రామాలకు ఇంటర్నెట్ సేవలు అందనున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 85 టవర్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో 10 టవర్లు, అన్నమయ్య జిల్లాలో 3 టవర్లు, వైయస్సార్ జిల్లాలో 2 టవర్లను సీఎం ప్రారంభించారు. టవర్లను ఏర్పాటు చేసిన రిలయెన్స్ సంస్థ. భవిష్యత్తులో 5జీ సేవలను అప్గ్రేడ్ చేయనున్న జియో. టవర్లు ఏర్పాటు కారణంగా మారుమూల ప్రాంతాల్లో మరింతగా మెరుగుపడనున్న ప్రభుత్వ సేవలు. ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్, ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ మరింత కనెక్టివిటీ, మెరుగైన నాణ్యతతో అందనున్న సేవలు. విద్యార్థులకు అందనున్న ఇ–లెర్నింగ్. మరింత మెరుగ్గా అందనున్న ఆరోగ్య సేవలు. ఆర్థికంగానూ ఆయా ప్రాంతాలకు మరింత లబ్ధి. రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని 5,459 ఆవాసాలకు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి. మొబైల్, ఇంటర్నెట్ సర్వీసులు ద్వారా



మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకూ వారి ముంగిటకే సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం. దీంట్లో భాగంగా యూనివర్సిల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ (యూఎస్ఓఎఫ్) ద్వారా సెల్టవర్ల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వం. ప్రస్తుతం ఏర్పాటు చేసిన సెల్ టవర్ల పరిధిలో 150 ఎంబీపీఎస్ డౌన్లోడ్, 50 ఎంబీపీఎస్ అప్లోడ్ చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖలతో మాట్లాడుకుని.. మార్గదర్శకాలను సులభతరం చేసుకుని.. సెల్టవర్ల ఏర్పాటు కార్యక్రమాన్ని వేగవంతం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసిన ప్రభుత్వం. ఈ మొత్తం ప్రాజెక్టు కింద కొత్తగా 2,849 ప్రాంతాల్లో టవర్ల ఏర్పాటు. దీనికోసం ఇప్పటికే 2,463 చోట్ల స్థలాలు అప్పగించిన ప్రభుత్వం. డిసెంబర్ నాటికి అన్ని ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటుకు ప్రభుత్వం కార్యాచరణ. కొత్తగాప్రారంభించిన సెల్టవర్ల వల్ల మారుమూల ప్రాంతాలనుంచి నేరుగా ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ప్రజలు. ఆయా ప్రాంతాల్లోని గిరిజనులతో ఇంటరాక్ట్ అయిన ముఖ్యమంత్రి. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం భీమవరం నుంచి ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న ఎంపీ గొడ్డేటి మాధవి, అరుకు ఎమ్మెల్యే చెట్టి ఫల్గుణ, కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రజలు. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం సుబ్బులు గ్రామం నుంచి పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టుగుళ్ల భాగ్యలక్ష్మి, పాడేరు ఐటీడీఏ, పీఓ వి అభిషేక్, ఇతర అధికారులు, ప్రజలు. పార్వతీపురం మన్యం జిల్లా సికల్బాయి గ్రామం నుంచి పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, కలెక్టర్ నిషాంత్ కుమార్, ప్రజలు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అందరికీ అభినందనలు. కేంద్ర ప్రభుత్వ టెలీకమ్యూనికేషన్స్ విభాగానికి, జియోకు, ఎయిర్టెల్, బీఎస్ఎన్ఎల్ అందరికీ ధన్యవాదాలు. డిసెంబరు నాటికి రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని ఆవాసాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీతో పాటు పెద్ద ఎత్తున మార్పులు రానున్నాయి. దీంతో అన్ని సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్, స్కూళ్లకూ ఇంటర్నెట్ కనెక్షన్ లభిస్తుంది. రేషన్ పంపిణీ, ఇ–క్రాప్ బుకింగ్ కూడా సులభమవుతుంది. మనం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలును అత్యంత పారదర్శకంగా, లంచాలకు, వివక్షకు తావులేకుండా అక్కచెల్లెమ్మలకు అందించగలుగుతాం. అదే విధంగా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హాజరైన ప్రజాప్రతినిధులకు, అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ టవర్స్ ఏర్పాటు వల్ల మీ అందరికీ ఇంకా మంచి జరగాలని కోరుకుంటున్నాను. ఇంకా మంచి చేసే పరిస్థితులు రావాలని మనసారా కోరుకుంటున్నాను అని సీఎం ప్రసంగం ముగించారు.

## ఒడెసాపై ఆగని రష్యా క్రూయిజ్ దాడులు

కీవ్: రణనినాదంతో రంకెలేస్తూ ఉక్రెయిన్పై దురాక్రమణకు దూకిన రష్యా సైన్యం ఒడెసా నగరంపై క్రూయిజ్ క్షిపణి దాడులతో దండెత్తింది. డజన్ల కొద్దీ భవనాలను ధ్వంసం చేసింది. వీటిలో పలు క్షిపణులను ఉక్రెయిన్ దళాలు విజయవంతంగా అడ్డుకుని నేలకూల్చాయి. కానీ రష్యా దాడిలో ఒడెసాలో గిడ్డంగి కూలడంతో అందులో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. కొన్ని ఇళ్లు, దుకాణాలు, కేఫ్లు ధ్వంసమయ్యాయి. 13 మందికి గాయాలయ్యాయి. కుప్పకూలిన గిడ్డంగి శిథిలాల కింద ఎవరైనా బతికిఉంటారనే ఆశతో అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. క్రమటోర్క్, కోస్టియాన్టినీవ్కా సిటీలపైనా రష్యా దాడులు చేసింది. క్రమటోర్స్క్లో ఇద్దరు పౌరులు చనిపోగా 29 ఇళ్లు కూలిపోయాయని అధ్యక్ష కార్యాలయం తెలిపింది. కోస్టియాన్టినీవ్కాలో ఒకరు చనిపోయారు. 57 ఇళ్లు నేలమట్టమయ్యాయి. దాదాపు 16 నెలలుగా కొనసాగుతున్న యుద్ధంలో రష్యా మళ్లీ వైమానిక దాడులను పెంచిందని ఉక్రెయిన్ సైన్యం అధికార ప్రతినిధి బుధవారం చెప్పారు.

## మతమార్పిడి వ్యతిరేక చట్టం రద్దుకు ఓకే

బెంగళూరు, జూన్ 15 : గత బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిన మత మార్పిడి వ్యతిరేక చట్టాన్ని కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. బిజెపి నిర్ణయాలను సమీక్షించాలని కూడా నిర్ణయించింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం జరిగిన కేబినెట్ మీటింగ్లో కీలక నిర్ణయాలు తీసుకుంది. మత మార్పిడి వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం చేసిన చట్టాలన్నింటినీ సమీక్షించి అవసరమైతే రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. పాఠశాల స్థాయి హిస్టరీ సిలబస్తో పాటు వ్యవసాయ మార్కెట్లపై చట్టం కూడా మార్పులకు సిద్ధరామయ్య కేబినెట్ గురువారం ఆమోదించింది. గత నెలలో కర్ణాటకలో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన తర్వాత.. గత బీజేపీ ప్రభుత్వ విధానాలను సమీక్షించనున్నట్లు కొత్త ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే, వాటిని సరిదిద్దుతామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర లా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్కే పాటిల్ కేబినెట్ సమావేశం అనంతరం తెలిపారు. గతేడాది మేలో అప్పటి బీజేపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా మత మార్పిడికి వ్యతిరేకంగా చట్టం చేసింది. సెప్టెంబర్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మైనార్టీలను వేధించే సాధనమే మతమార్పిడి వ్యతిరేక చట్టమని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వాదించాయి. ఈ చట్టాన్ని సిద్ధరామయ్య బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించారు. మన చట్ట ప్రోత్సహాల ద్వారా బలవంతపు మతమార్పిడిని ఆపగలదు.. అలాంటప్పుడు కొత్త చట్టం అవసరమేంటీ? మైనార్టీలను బెదిరించడం, వేధించడం కోసమే ఈ చట్టం అని సిద్ధరామయ్య అన్నారు. ఈ విషయం కోర్టు దాకా వెళ్లింది. మతస్వేచ్ఛను ఉల్లంఘించడమే కొత్త చట్టం అని క్రైస్తవ సంస్థలు వాదించాయి. మరోవైపు బీజేపీ సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపకులలో ఒకరైన వీర సావర్కర్, కేబీ హెడ్గేవార్ల అధ్యాయాలను పాఠశాల చరిత్ర పుస్తకాల నుంచి తొలగించాలని కేబినెట్ నిర్ణయించిందని పాటిల్ చెప్పారు. గతేడాది పాఠశాల విద్య సెలబస్లో ఆ రెండు అధ్యాయాలు జోడించబడ్డాయి. దానితో పాటు పాఠశాల సిలబస్లో బీజేపీ ప్రభుత్వం చేసిన అన్ని మార్పులను కూడా తిప్పికొట్టారు. పాఠశాలలు, కళాశాలల్లో శ్లోకంతోపాటు రాజ్యాంగ ప్రవేశికను తప్పనిసరిగా చదవాలని మంత్రివర్గం నిర్ణయించిందని పాటిల్ చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన చట్టం స్థానంలో వ్యవసాయ మార్కెట్ల (ఏపీఎంసీ)పై కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించింది.

## చల్లారని హింస..

ఇంఫాల్, జూన్ 15 : గిరిజనులు వర్సెస్ గిరిజనేతరుల వ్యవహారంతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ చాలా రోజులుగా అట్టుడికిపోతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అక్కడి ఉద్రిక్త పరిస్థితులు ఇప్పట్లో సద్దుమనిగేలా కనిపించడం లేదు. తాజాగా బుధవారం మరోసారి హింస చెలరేగింది. ఇంపాల్ ఈస్ట్, కాంగ్పోప్కి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న అగిజంగ్ గ్రామంలో కాల్పుల ఘటన జరిగింది. ఇందులో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా.. మరో పది మంది వరకూ తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో ఇంపాల్ వెస్ట్ ప్రాంతంలో గల రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి నెమ్చా కిపిజెన్ అధికారిక నివాసంపై కొందరు దుండగులు దాడి చేసి నిప్పంటించారు. ఈ ఘటన బుధవారం సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. ఘటన సమయంలో మంత్రి ఇంట్లో లేరని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న భద్రతా బలగాలు అక్కడికి చేరుకుని దుండగుల కోసం గాలింపు చేపడుతున్నారు. నివేదికల ప్రకారం ఖమెన్లోక్ గ్రామంలో దుండగులు అనేక ఇళ్లను తగలబెట్టారు. హింసాత్మకమైన ఈశాన్య రాష్ట్రంలో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా భద్రతా సిబ్బంది హైరిస్క్ ప్రాంతాల్లో గస్తీ కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా, గత 24 గంటల్లో తెంగ్నౌపాల్, ఇంఫాల్ తూర్పు జిల్లాల నుండి తుపాకీలతో పాటు 63 మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మణిపూర్ భద్రతా సలహాదారు కుల్దీప్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు మొత్తం 1,040 ఆయుధాలు, 13,601 మందుగుండు సామాగ్రి, 230 రకాల బాంబులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో సాధారణ ఉదయం 5 నుండి సాయంత్రం 6 గంటల వరకు కర్ఫ్యూ ఉండగా.. ప్రస్తుతం ఆ సమయాన్ని ఉదయం 5 నుండి ఉదయం 9 గంటల వరకు కుదించారు. మణిపూర్లోని 16 జిల్లాల్లో 11 జిల్లాల్లో కర్ఫ్యూ అమలులో ఉంది, మొత్తం ఈశాన్య రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపిదే

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. పేదలను ధనికుల్ని చేసే బాధ్యత తీసుకుంటానని పునరుద్ఘాటించారు. కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని వాగ్దానం చేశారు. తాను అధికారంలో ఉండగా కుప్పానికి తొలిసారిగా ఇజ్రాయెల్ టెక్నాలజీ తీసుకువచ్చానని, ఇక్కడ ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అంటూ... సైకిల్ ముందు చక్రం సంక్షేమం.. వెనుక చక్రం అభివృద్ధికి గుర్తు అన్నారు. రెండు చక్రాలు నడిస్తేనే అభివృద్ధి పథంలో సాగుతాం. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ సైకిల్తో టీడీపీ జోరు పెంచుతాం. అభివృద్ధి, సంక్షేమానికి తోడుగా మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని చంద్రబాబు అన్నారు. ఏపీని వైసిపి నేతలు దోచేస్తున్నారని ధ్వజమెత్తారు. 2019 నుంచే విధ్వంసం మొదలైందని దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో పరిపాలన పడకేసిందని, పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్, ఆర్టీసీ, గ్యాస్ ధరలు భారీగా పెంచారని తెలిపారు. వైసీపీ నేతలు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కూడా లేదని, ఇసుక, మద్యం, గనుల దోపిడీ, భూ కబ్జాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను కొల్లగొడుతు న్నారని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం గ్రానైట్ను కొల్లగిడితే టీడీపీ అడ్డుకుందని చంద్రబాబు గుర్తుచేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష్యం లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఆదరణ జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేనని చెప్పారు. మళ్లీ జన్మ ఉంటే మీ సేవకుడిగానే పుడతానని ప్రకటించారు. టీడీపీని 9 సార్లు గెలిపించిన ఘనత కుప్పానికే దక్కిందన్నారు. గతంలో ఇంటింటికీ 2 ఆవులు ఇస్తానన్న హామీ నెరవేర్చానని, ఇంటింటా పాల ఉత్పత్తి పెరిగి ఆదాయం సమకూరిందని చంద్రబాబు తెలిపారు. ఇదిలావుంటే చంద్రబాబు సమక్షంలో జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ బాబు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వేలమంది అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి టీడీపీలోకి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడారు. కుప్పం ప్రాంతం అభివృద్ధి కోరుకునే చంద్రబాబు వెంట నడవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్టు తెలిసినా రాజకీయనీగా ఒప్పుకోలేక లోలోపల ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా ఒప్పుకొన్నారని చెప్పారు. ఇన్ని సంవత్సరాలుగా రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న కూడా ఎప్పుడూ వ్యక్తిగతంగా అపోహాలు లేవని, పార్టీ వేరైనా ఎప్పుడు కక్ష కట్టి కేసులు బనాయించిన దాఖలాలు లేవని వివరించారు. చంద్రబాబు దృష్టి మొత్తం అభివృద్ధిపైన తప్పితే కక్ష సాధింపు మీద ఉండదని పేర్కొన్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో దోపిడీ, దౌర్జన్యాలతో గడిచిపోయిందని.. రౌడీయిజం రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కుప్పంలో లక్షల మందికి ఎన్నో విధాలుగా లబ్ది చేకూర్చిన చంద్రబాబుకి లక్ష ఓట్ల మెజారిటీ తెప్పించి తీరాలని ఆయన పిలునిచ్చారు.

## నకిలీ మందులను అరికడదాం

(మొదటిపేజీ తరువాయి)

గురువారం మంత్రి విడదల రజిని సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఔషధ నియంత్రణ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, అందుకోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో ఎలా వాడుకోవచ్చో పరిశీలించాలని కోరారు. నకిలీ మందుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, హోల్సేల్ షాపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఔషధ నియంత్రణ శాఖలో డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది ఖాళీల భర్తీకి సంబంధించి నివేదిక తయారుచేయాలన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఔషధ నియంత్రణ శాఖకు సంబంధించి వారి ప్రాంతీయ కార్యాలయాన్ని మన రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. సంబంధిత అధికారులకు లేఖ రాయాలని, తాను కూడా కేంద్రాన్ని కోరతానని తెలిపారు.విజిలెన్స్ బృందాల ఏర్పాటుకు చర్యలుఔషధాల చెలామణిలో అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి విడదల రజిని చెప్పారు. ఔషధాల అక్రమ చెలామణి, ఇతర అవినీతి కార్యకలాపాలకు సంబంధించి ఏర్పాటుచేసిన సీఆర్ యూ ఫిర్యాదుల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మెడికల్ షాపుల్లో పనిచేసే ఫార్మాసిస్టుల జియోట్యాగింగ్ విషయాన్ని పరిశీలించాలన్నారు. నిషేధిత మందులను పూర్తిస్థాయిలో అరికట్టడం, నకిలీ మందులు లేకుండా చూడటం ఔషధ నియంత్రణ శాఖలో అందరి కర్తవ్యమని చెప్పారు. ఆ దిశగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఔషధ నియంత్రణశాఖకు కొత్త డీజీగా బాధ్యతలు చేపట్టిన కొల్లి రఘురామిరెడ్డి మంత్రిని ప్రత్యేకంగా పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఔషధ నియంత్రణశాఖ జేడీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ఏపీ నుంచి ఒక ఐపీఎల్ టీం

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. అంబటి రాయుడు, కేఎస్ భరత్ సేవలను మనం వినియోగించుకోవాలన్నారు. పోటీల కోసం ప్రతీ మండలంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామం/వార్డు, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబాడీ, ఖో–ఖో పోటీలు నిర్వహిస్తారు. బాలురు, బాలికలకు పోటీలతో పాటుగానే, 3 కి.మీ మారథాన్, యోగా, టెన్నీకాయిట్, సంప్రదాయ ఆటల పోటీలు ప్రభుత్వం నిర్వహించనుంది. సచివాలయాల స్థాయిలో మొదలుకుని, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మ్యాచ్లు జరుగనున్నాయి. మొత్తం 46 రోజులపాటు ఆటలు కొనసాగుతాయి. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీ గ్రౌండ్లు, మున్సిపల్ స్టేడియంలు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, యూనివర్సిటీ గ్రౌండ్లు తదితర మైదానాల్లో పోటీలు జరుగనున్నాయి. ఈ సమీక్ష సమావేశానికి సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్రెడ్డి, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, క్రీడలు, యువజన సర్వీసులుశాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ జి.వాణీమోహన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(ఎస్ఏపీ) ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ వీసీ అండ్ ఎండీ కె.హర్షవర్థన్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేఎస్ భరత్తో పాటు ఆయన తల్లిదండ్రులు మంగాదేవి, శ్రీనివాసరావు, కోచ్ క్రిష్ణారావు, కుటుంబ సభ్యులు, ఎంపీ పి.వి.మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసమే పవన్ ప్రయత్నాలు

విజయవాడ, జూన్ 15 (మనం న్యూస్): చంద్రబాబును అధికారంలోకి తీసుకొచ్చేందుకే పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. రోజుకో డైలాగ్ చెప్పి అదో వ్యూహంగా అందర్నీ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొదటి నుంచి జనసేనను నడిపించేది చంద్రబాబు అని ఆరోపించారు. దీనిపై ఆయన చెప్పులు చూపిస్తే తాను రెండు చెప్పులు చూపిస్తానంటూ రెండు చెప్పులు తీసి చూపించారు. త్తిపూడి బహిరంగ సభలో పవన్ కల్యాణ్ చేసిన విమర్శపై వైసీపీ నుంచి ఘాటు రియాక్షన్ వస్తోంది. పవన్ మాట్లాడితే ప్రెస్ మీట్ పెట్టి కడిగేసే పేర్ని నాని నుంచే మొదలైంది. పవన్ కల్యాణ్ తన లారీపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు నాని. దానికి వారాహి అని అమ్మవారి పేరు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. వారహి అనే కంటే నారాహీ అని పెట్టుకుంటే బాగుండేదని సలహా ఇచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన పేర్ని నాని పవన్ కల్యాణ్ సినిమా డైలాగ్స్, సొల్లు కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. గులాబీ జెండాను జేబులో పెట్టుకొని తిరుగుతున్నదెవరో అందరికీ తెలుసన్నారు. సినిమా రిలీజ్ టైంలో కేసీఆర్ కాళ్లు మొక్కుతారని ఆరోపించారు. హరీష్రావు ఏపీని తిట్టినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ సీఎం అయినప్పటి నుంచి పవన్ సినిమా ఒక్కటైనా ఆగిందా అని ప్రశ్నించారు. పవన్ డ్రామాలు వేస్తే మక్కెలిరగదీస్తాం అంటు హెచ్చరించారు. పవన్ స్పీచ్లు రోజుకో రకంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు పేర్ని నాని. పాలకుల చొక్కా పట్టుకుంటానంటున్న పవన్ ఎన్నిసార్లు చంద్రబాబు, మోడీ చొక్కా పట్టుకున్నారాని ప్రశ్నించారు.

## బిపర్ జాయ్ బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

4 నుంచి 8 గంటల మధ్య పాకిస్థాన్ తీరం సమీపంలోని కచ్లో ఉన్న పోర్టు వద్ద అది కేంద్రీకృతమవుతుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం గుజరాత్ తీరానికి 200 కిలోమీటర్ల దూరంలో బిపర్జాయ్ తుపాను పయణిస్తున్నదని తెలిపింది. దీంతో గుజరాత్ తీర ప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. తుపాను ప్రభావంతో గుజరాత్ తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుపాను భారీ విధ్వంసం సృష్టించనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే 70 గ్రామాలకు చెందిన 75 వేల మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. త్రివిధ దళాలు సహా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు.తుపాన్ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలను పాటించాలని ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నిఖిల్ ముధోల్కర్ విజ్ఞప్తి చేశారు. బిపర్ జాయ్ తుపాన్ ప్రభావంతో ప్రస్తుతం తీర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని చెప్పారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షిస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో సైనిక బలగాలను మోహరించామని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారీ షిప్స్ని పంపించింది. కొందరు గర్భిణిల పరిస్థితి విషమంగా ఉండటం వల్ల ఆసుపత్రులకు తరలించారు. దాదాపు 15 ప్రాంతాల్లో రిజర్వ్ టీమ్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. 25 ఏళ్ల తర్వాత గుజరాత్ తీరాన్ని దాటబోతున్న తొలి తుపాను బిపర్జోయ్. గుజరాత్ తర్వాత రాజస్థాన్కు చేరుకునే అవకాశం కూడా ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ తుపాను గత 10 సంవత్సరాల్లో తుపానుల రికార్డును బద్దలు కొట్టనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బిపర్జోయ్ తుపాను వల్ల ఇప్పటి వరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుపాను బిపర్జోయ్.. వేగంగా తీవ్ర తుపానుగా మారింది. జూన్ 16న రాజస్థాన్ చేరుకునే అవకాశం ఉంది. ఐఎండీ ప్రకారం గరిష్ట గాలి వేగం 125 135 కిలోమీటర్ల వేగం నుంచి 150 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రాణనష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడుతున్నాయి.

## విశాఖలో కిడ్నాప్ కలకలం

(మొదటిపేజీ తరువాయి)

కారణం కాదన్నారు. డబ్బు కోసమే ఎంపీ భార్య, కుమారుడ్ని, వారి ఆడిటర్ ను కిడ్నాప్ చేశారని స్పష్టం చేశారు. నెల 13న ఎంపీ కుమారుడు శరత్ చంద్రను కిడ్నాప్ చేశారని, ఆపై శరత్ తల్లిని కూడా బెదిరించి బంగారం, నగదు తీసుకున్నారని త్రివిక్రమ వర్మ వెల్లడించారు. ఆడిటర్ వద్ద ఎక్కువ డబ్బు ఉంటుందని ఆయనను కూడా ట్రాప్ చేసి పిలిపించారని తెలిపారు. గన్నమనేని వెంకటేశ్వరరావు, శరత్ చంద్ర ఖాతాల నుంచి రూ.కోటిన్నరకి పైగా లావాదేవీ జరిగిందని సీపీ తెలిపారు. కిడ్నాపర్లలో ఒకరు గతంలో ఎంపీకి చెందిన కంపెనీలో సబ్ కాంట్రాక్టరుగా పనిచేశారు. ఎంపీ వద్ద బాగా డబ్బు ఉంటుందని భావించి ఈ కిడ్నాప్ కు ప్రయత్నించారు. డబ్బు కోసమే ఈ కిడ్నాప్ చేశారు. కిడ్నాపర్లలో హేమంత్ అనే వ్యక్తిపై హత్య, పలు కిడ్నాప్ లు సహా 12 కేసులు ఉన్నాయి. హేమంత్ స్వస్థలం భీమిలి అని సీపీ తివిక్రమ వర్మ వివరించారు.ఎంపీ నివాసంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసు బృందాలు అప్రమత్తం అయ్యాయని పోలీస్ కమిషర్ తె?లపారు. పోలీసులు ఆడిటర్ జీవీకి ఫోన్ చేస్తే ఆయన లైన్ లోకి వచ్చారు,నాకేమీ కాలేదు, శ్రీకాకుళం నుంచి వస్తున్నాను అని చెప్పారు. కానీ టెక్నికల్ ఎవిడెన్సులు చూస్తే, ఆడిటర్ జీవీ ఏదో పొంతన లేకుండా మాట్లాడినట్టు అర్థమైంది. సెల్ ఫోన్ సిగ్నల్ రుషికొండ ఏరియాను చూపిస్తోంది. వారు విజయనగరం వైపు పారిపోయే అవకాశం ఉన్నట్టు గుర్తించాం. దాంతో పోలీసులు వారి వాహనాన్ని చేజ్ చేసి పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. చివరికి కిడ్నాపర్లు ఉన్న కారు సీఐ వాహనాన్ని ఢీకొట్టి రోడ్డు పక్కనే ఉన్న తుప్పల్లోకి వెళ్లిపోయింది. హేమంత్, రాజేశ్ అనే ఇద్దరు వ్యక్తులు కారు దిగి పరిగెత్తారు. వాళ్లిద్దరినీ పోలీసులు వెంటాడి పట్టుకున్నారని త్రివిక్రమ్ వర్మ ప్రకటించారు. ఈ ఘటనలో ఏడుగురి ప్రమేయం ఉన్నట్టు ప్రాథమికంగా తేలిందని, ఇప్పటివరకు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని వివరించారు. వారితో ఒకరు రౌడీ షీటర్ హేమంత్ కుమార్ గా గుర్తించామన్నారు.ఈ కేసును ఛేధించడంలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను ఆయన అభినందించారు. రౌడీ షీటర్ హేమంత్ ఎవరో తనకు తెలియదని.. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ప్రకటించారు.

## విజనరీ కావాలా.. ప్రిజనరీ కావాలా

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలం బొమ్మవరం విడిది కేంద్రంలో యువతతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశిరచుకునే సమయం వచ్చిందన్నారు. చంద్రబాబు దార్శినికుడు. ఆయన పాలనలో కియా మేడిన్ ఆంధ్రప్రదేశ్, సెల్ఫోన్ మేడిన్ ఆంధప్రదేశ్, టీడీపీ మేడిన్ ఆంధప్రదేశ్గా ఉంటే ఈ ప్రిజనరీ (ఖైదీ) పాలనలో గంజాయి మేడిన్ ఆందప్రదేశ్, జే బ్రాండ్ లిక్కర్ మేడిన్ ఆంధప్రదేశ్, ఇసుక మాఫియా మేడిన్ ఆంధప్రదేశ్గా మార్చేశారు. విజనరీ చంద్రబాబు పాలనలో హెచ్సీఎల్, క్యాంజియన్ట్, కియా, సీసీఎల్, డిక్షన్ వంటి కంపెనీలు వచ్చాయి. ప్రిజనరీ పాలనలో ఫాక్స్కాన్, రిలయన్స్, అమరారాజ వంటి కంపెనీలు దండం పెట్టి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. జగన్ది ట్రూ ఫ్యాషన్ మెంటాలిటీ. అందుకే సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మంచి పని చేయకుండా ప్రజా వేదిక కూల్చారు. పరిశ్రమలు రాకూడదు, ఆయన పెట్టే తిండి, క్వార్టర్పైనే ప్రజలు బతకాలని ఆలోచిస్తాడు. కానీ విజనరీ చంద్రబాబు మాత్రం అందరికీ ఉద్యోగాలు రావాలి. అందరూ ఎదగాలి అని ఆలోచిస్తాడు.. ఇప్పుడు చెప్పండి రాష్ట్ర భవిష్యత్తుకు ఎవరు కావాలి? విజనర్ చంద్రబాబు కావాలా? ఫ్యాక్షన్ ముఠా నాయకుడైన జగన్ కావాలా? ఈ రాష్ట్రానికి ఎవరు అవసరమో యువత ఆలోచించుకోవాల అని టీడీపీ నేత నారా లోకేష్ సూచించారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన జగనన్న

శాంతిపురం, జూన్ 15, మనం న్యూస్: మండల పరిధిలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యావ్యవస్థలో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి జెడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యార్థులు బడికి వెళ్లడానికి ఆయుష్షత చూపేవారని డ్రాప్ ఔట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించే వారని అన్నారు. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు ఆ శాఖలో సమూల మార్పుల కోసం కింది స్థాయి నుంచి పై స్థాయి వర కు మార్పుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రైవేటు పాఠశాల లో తమ పిల్లలను చేర్పించి అప్పుల పాలవుతున్న తల్లిదండ్రులను తన సుదీర్ఘ పాదయాత్రలో చూసి వారికోసం ఈ విద్యావాస్తులు మార్పులు తీసుకురావాలని ఆనాడే సీఎం కంకణం కట్టుకున్నారని తెలిపారు. జడ్పి టిసిఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా వ్యవస్థను తల దన్నేలా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నెలకొల్పేలా విద్యార్థుల తల్లి దండ్రులు తలెత్తుకుని తిరిగేలా నేటి విద్యా వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో కొనియాడ పడుతోందని అన్నారు. ముఖ్యంగా విద్యా విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి, లాంటి పథకాలతో వారిని ఆదుకుంటూ పేద విద్యార్థులకు విదేశీ విద్యను అభ్యసించేందుకు ఆర్థిక సహాయం అంది స్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని జెడ్పిటిసీ ఎస్ శ్రీనివాసులు అన్నారు. మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి మాట్లాడుతూ కేవలం విద్యా వసతులే కాకుండా తల్లి గర్భం నుండి పండు ముసలి వరకు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే పథకాలను ప్రవేశపెట్టి కన్నబిడ్డలా వారిని కాపాడుకుంటూ వస్తున్న జగనన్న ప్రభుత్వంలో అందరికీ అన్ని విధాల మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



అనంతరం ఏపీ ఆదర్శ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు హారిక, పవన్ కుమార్, అనుష్క లకు, జగనన్న ఆణిముత్యాలు పత కం, ప్రశంస పత్రాలు అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో తుమ్మిశి సర్పంచ్ చెంగమరాజు, ఏపీ ఆదర్శ పాఠశాల ఎస్ఇసి చైర్మన్ మంజునాథ్, ప్రిన్సిపల్ లత, నేతలు చలపతి, అప్పి రెడ్డి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాము కాటుతో కూలీ పరిస్థితి విషమం



మదనపల్లి క్రైమ్, జూన్ 15, మనం న్యూస్ : పాము కాటేయడంతో ఓ కూలీ పరిస్థితి విషమించిన సంఘటన గుర్రంకొండ మండలంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుని కుటుంబీకుల కథనం మేరకు.. మండలంలోని రాయచోటి రోడ్డు, చిట్టి బోయినపల్లికి చెందిన బి.వెంకటేష్(55), గుర్ర కొండకు చెందిన ఓ రైతు మామిడి తోటలో మామిడి పళ్ళు కోయడానికి కూలి పనులకు వెళ్ళాడు. చెట్టుకింద నేలపై నిలబడి పైనున్న మామిడి పళ్ళను కోస్తుండగా విషసర్పం కాలిపై కాటేయగా మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు.

## మానవ సంబంధాలు మసక బారుతున్నాయి

మదనపల్లి క్రైమ్, జూన్ 15, మనం న్యూస్: మానవ సంబంధాలు మసక బారుతున్నాయని మదనపల్లి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మునిగోపాలకృష్ణ అన్నారు. స్థానిక జిఆర్టీ స్కూల్లో గురువారం ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ బాంధవ్యాలు, మానవ సంబంధాలు, రక్త సంబంధీకులపై పిల్లలకు నైతిక విలువలు రోజురోజుకు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వయసు మీరిన తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, తద్వారా రక్త సంభందానికి విలువ లేకుండా పోతోందని ఇది ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. మానవ బంధాలకు, రక్త సంబంధాలకు విలువ ఇవ్వాలని కోరారు.

## మిద్దెల హరి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బియ్యపు పవిత్ర రెడ్డి, ఆకర్షరెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 15, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆప్కో డైరెక్టర్, శ్రీకాళహస్తి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మిద్దెల హరి జన్మదినాన్ని శ్రీకాళహస్తి పట్టణం నగిరి వీధిలోని సిద్ధార్థ లాడ్జి యందు ఉన్న మిద్దెల హరి యువసేన కార్యాలయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తెబియ్యపు పవిత్ర రెడ్డి,ఆయన కుమారుడు బియ్యపు ఆకర్ష రెడ్డి మరియు పెద్దలు,అభిమానుల, శ్రేయోభిలాషులు సమక్షంలో బర్త్డే కేకును కట్ చేయడం జరిగింది. అనంతరం పెద్దలు, శ్రేయోభిలాషులు, అధ్యాపకులు, విద్యార్థులు, అభిమానులు పుష్పగుచ్చాలు, దుశ్శాలవలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము మిద్దెల హరి మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

## గో సంరక్షణ ట్రస్ట్‌కు ఒక లక్ష 116 రూపాయలు విరాళం



కాణిపాకం, జూన్ 15, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్కి విరాళం 1,00,116/– రూపాయలు, దాత – గంగారపు గోపి , పూతలపట్టు మండలం, లక్ష్మయ్య ఊరు వాస్తవ్యులు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మణి నాయుడు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## రక్తదానం మరో మనిషికి ప్రాణదానం




తిరుపతి, జూన్ 15, మనం న్యూస్ : ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ రక్తదాన కేంద్రంలో జగన్నాథం మిత్ర బృందంతో రక్తమిచ్చి రక్తదానం మరోమనిసికి ప్రాణదానం అని అందరూ రక్త దానం చేసి మరొప్రానాన్ని కాపాడాలని రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం అన్నారు. స్థానిక కోటకొమ్మల రోడ్‌లో ఎన్టీర్ మెమోరియల్ ట్రస్ట్రక్తదాన కేంద్రంలో బుధవారం జగన్నాథం తన మిత్రబృందంతో వెళ్లి రక్తదానం చేశారు. నారా భువేశ్వరి స్థాపించిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భర్త కేంద్రాలు రాష్ట్రంలో పలుచోట్ల ఏర్పాటుచేసి , తద్వారా కొంతమంది ప్రాణాలను కాపాడుతున్నారని , ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడేందుకు సహకరించవలసిందిగా కోరారు. రక్తదానం చేసినందుకు మీ యొక్క గొప్ప సంజ్ఞను అభినందిస్తున్నాము. ట్రస్ట్. క్రీ.పూ. జెపి.టి.ప్రశంసా పత్రాలు సమర్పించారు. రక్తమార్పిడి అవసరం ఉన్న ఏ వ్యక్తికైనా ఉపయోగం కోసం. మానవాళి పట్ల మీరు చూపిన ఈ విశిష్టమైన మరియు ఉదాత్తమైన సంజ్ఞ చాలా ప్రశంసనీయం మరియు తప్పకుండా ఉంటుంది ,అనేక మంది వ్యక్తులచే అనుకరించబడింది. భవిష్యత్తులో కూడా మీరు సమాజానికి సేవ చేస్తారని ఆశిస్తున్నాము. మణేశ్వర్. నారా భువనేశ్వరి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ రక్త కేంద్రాలు తిరుపతి: కోటకొమ్మల రోడ్, 0877–2255668 రక్త దానం జరిగింది.

# చదువులో ప్రతిభావంతులకు.. ఘన సత్కారం..



- నిరుపేద విద్యార్థులకు బాసటగా జగనన్న
- జగనన్న ఆణిముత్యాలు' పురస్కారం ప్రదానం

చంద్రగిరి, జూన్ 15, మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని 2022 – 2023 విద్యాసంవత్సరంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జగనన్న ఆణిముత్యాలు' ద్వారా ప్రభుత్వం తరపున ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.15 వేలు, రూ.10వేలు, రూ.5వేలు చొప్పున నగదు బహుమతితో పాటు ప్రతిభా పురస్కారాలను ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పీటీసీ యుగంధర్ రెడ్డిలతో పాటు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. అలాగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల నుంచి ఒక్కొక్కరి రూ.15వేలు చొప్పున నలుగురుకి 60వేలు అందజేశారు. నగదు బహుమతితో పాటు ప్రభుత్వం తరపున పురస్కారం ప్రతులను అందించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు భాసటగా నిలిచిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మార్పు చేయడం ఒక్క జగనన్నకు మాత్రమే సాధ్యమైందన్నారు. అంతకుముందు ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డిలు ప్రతిభ చూపించిన విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులను కూడా సత్కరించారు.

### పేదరికంలో మెరిసిన ఆణిముత్యం'......

కృషి, పట్టుదల ఉంటే చదువుకు పేదరికం అడ్డురాదని నిరూపించింది ఓ యువతి. చదువుపై ఆమెకున్న శ్రద్ధ పేదరికాన్ని జయించింది.. తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వం నిర్వహించే బీసీ సంక్షేమ హాస్టల్లో తలదాచుకుని పట్టుదలతో చదివింది.. పబ్లిక్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించి అందరిచేత శభాష్ అనిపించుకుంది. ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మోతుమాల గ్రామానికి చెందిన శ్రీనివాసులు, రత్నమ్మల కుమార్తె దుర్గమ్మ పదవతరగతి పూర్తవగానే ఇంటర్మీడియట్ చదవాలని బీసీ హాస్టల్ లో సీటు దక్కనందున సొంత జిల్లాను తల్లిదండ్రులను విడిచిపెట్టి చంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూపు నందు చేరింది. ఇక్కడి ప్రభుత్వ బీసీ బాలికల వసతి గ్రుహంలో తలదాచుకుని బుద్ధిగా చదువుకుంది. 1000 మార్కులకు 985 సాధించి చదువులో సరిలేరు తనకెవ్వరు అన్నట్టుగా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలిత కుమారి, వైకాపా పట్టణాధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ మస్తాన్, ఎంపీటీసీ అజీజా నస్రత్, మాధవరెడ్డి, కొత్త పాటి సింధు మనోహర్ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



రామసముద్రం, జూన్ 15, మనం న్యూస్: రామసముద్రం మండలంలో పలుకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా. చెంబకూరు,ఎలకపల్లి కమ్మవారి పల్లె గ్రామల్లో పర్యటన చేసారు. అనంతరం విలేకురుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వపాలనపై పలు ఆరోపణలు చేసారు. ముఖ్యంగా రేషన్ బియ్యం సరఫరా సకాలంలో అవ్వలేదుఅని అన్నారు. కమ్మవారి పల్లెలో రెండు నెలలుగా బియ్యం ఇవ్వలేదు అని రామసముద్రం తాసిల్దార్ తో ఫోన్ కాల్ మాట్లాడి రేషన్ సరఫరా గురించి మాట్లాడడం జరిగింది.గడిచిన మూడు నెలలకు గాను ఒక నెల మాత్రమే రేషన్ సరుకులు అందించారని శాజహన్ భాష ఎద్దేవా చేశారు. గడిచిన చంద్రబాబు పరిపాలనలో నిత్యావసర సరకులు సకాలంలో వచ్చేవని, ఉప్పు, పప్పు,నూనెలు, సోపులు వచ్చేవి అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యావసర సరుకులు సామాన్యులకు అందుబాటు దరలల్లో లేవని మండిపడ్డారు., వైసీపీ ప్రభుత్వంలో గెలిచిన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలకుఅభివృద్ధికి సరిపడా నిధులు లేవని అన్నారు. ప్రతిసోమవారం మండలహెడ్కోటర్ నందు ప్రజాసమస్యలపై ప్రభుత్వ అధికారులతో పోరాడుతానని అన్నారు. రామసముద్రం మండలసమస్యలు, చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు, ఈ కార్యక్రమంలో మండలనాయకులు, సర్పంచ్, ఇంజమ్ వెంకటరమణ, చలపతినాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, మట్లవారి పల్లె కిట్ట, శీనప్ప ఖాదర్ బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

- అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, జూన్ 15, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుంచి ప్రారంభమవుతున్నాయి. ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారుశ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుంచి పది రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో అగ్ని గుండ మహోత్సవంలో సుమారు 10 వేల మంది భక్తులు అగ్ని గుండం తొక్కి మొక్కులు చెల్లిస్తారు. ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. ఈ నేపథ్యంలో ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దేవస్థానం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు గురువారం పరిశీలన చేశారు. ఆలయంలో జరుగుతున్న వివిధ రకాల పనులను పరిశీలించి, ఇంజనీరింగ్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎక్కడ కూడా గత ఏడాదిలాగే తొక్కిసలాటకు తావు లేకుండా పటిష్టమైన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్సవాలులో వాహన సేవలు టైం టు టైం జరిగేలా ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో తమ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో రెండో ఏడాది ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అగ్నిగుండం తొక్కే భక్తులకు కంకణానికి వసూలు చేసే రుసుము పూర్తిగా ఉచితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, పసల కుమారస్వామి, బాలశెట్టి నరసింహులు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం



కాణిపాకం, జూన్ 15, మనం న్యూస్: శ్రీ స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం 1,00,116/– రూపాయలు, దాత – గంగారపు గోపి గారు, పూతలపట్టు మండలం, లక్ష్మయ్యఊరు వాస్తవ్యులు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మణి నాయుడు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ



చిత్తూరు, జూన్ 15, మనం న్యూస్: జిల్లాలోని వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ గురువారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు బదిలీల ప్రక్రియను నగర కమిషనర్ డా. జె అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ కేటగిరీల కింద బదిలీల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వార్డు కార్యదర్శులు నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకొని కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. కౌన్సిలింగ్ సందర్భంగా మార్గదర్శకాలను నగర కమిషనర్ డా. జె అరుణ వార్డు కార్యదర్శులకు వివరించారు. ఏ కార్యదర్శులకు, ఏ కేటగిరీల కింద బదిలీల ప్రక్రియ చేపడుతున్నారు, నిబంధనలను తెలియజేశారు. కౌన్సిలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం నగర/పురపాలక కమిషనర్లు, అనంతపురం రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారుల సమక్షంలో ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించారు. వార్డు కార్యదర్శులవారీగా నిర్దేశం చిన కేటగిరిలో కౌన్సిలింగ్ ప్రక్రియ సాఫీగా పూర్తి చేశారు. గురువారం నాటి కౌన్సిలింగ్ ప్రక్రియలో విభజనకు పూర్వం చిత్తూరు జిల్లా పరిధిలోని వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు –13, ప్రణాళిక కార్య దర్శులు –16, అమినిటీ కార్యదర్శులు –14, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ –16, వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులు –18, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు –12 చొప్పున మొత్తం 89 కార్యదర్శులు హాజరయ్యారు. కార్యక్రమంలో నగరి కమిషనర్ వెంకటరామిరెడ్డి, శ్రీకాళహస్తి కమిషనర్ బాలాజీ, అనంతపురం ఆర్డీ కార్యాలయ అధికా రులు హనీఫ్, ఇలియాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ కుమార్ రెడ్డి, డీఈ నాయక్, సూపరింటెండెంట్ రామాంజనేయులు, ఆర్డీటిపిఓ మధు, డీటీసీపీవో సుదర్శన్, సహాయ కమిషనర్ గోవర్ధన్, మేనేజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, పలమనేరు, పుంగనూరు పురపాలక అధికారులు పాల్గొన్నారు.

## ఐరాల సబ్ స్టేషన్ విద్యుత్ కమిటీల సమావేశం



ఐరాల, జూన్ 15, మనం న్యూస్ : మొరంపల్లె సర్పంచ్ మంగమ్మ ఆధ్వర్యంలో మరియు ఏఈ చలపతి ఆధ్వర్యంలో విద్యుత్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ఏఈ కి రైతులు కరెంటు కోతులు లేకుండా తొమ్మిది గంటల కరెంటు నిధి రామంగా ఇవ్వాలని అన్నారు. పూర్తయిన జగనన్న కాలనీలకు విద్యుత్ మరమ్మత్తులు మరియు విద్యుత్ మీటర్లను ఇవ్వాలని ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఎల్లంపల్లి చంద్రశేఖర్ నాయుడు, అరుణ నగర్ కాలనీ ఎస్ రాజగోపాల్, మాజీ ఎంపీటీసీ దేవరాజ్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# కుప్పంలో రెండవరోజు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన







- చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. సురేష్ బాబు, అతని అనుచరులు
- ఇదే సభలో వైసీపీ నుంచి వందలాది మంది కార్యకర్తలు టీడీపీలో చేరిక
- సభలో నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం

కుప్పం, జూన్ 15, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి కుప్పంలో టీడీపీ జెండా ఎగురుతూనే ఉంది. నియోజకవర్గం అభివృద్ధి కావాలన్నా, మన పిల్లలు భవిష్యత్ బాగుండాలి అన్నా టీడీపీనే గెలవాలి. నేడు పార్టీలో చేరుతున్న వారిని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నా.... అందరూ కలిసి వచ్చే ఎన్నికల్లో కుప్పంలో లక్ష మెజార్టీ దిశగా పని చేయాలి. రాష్ట్రంలో కుప్పం నియోజకర్గం అంటే ఒక గౌరవం ఉంది సురేష్ తండ్రి దొరస్వామి నేను ఒకే సారి ఎమ్మెల్యేలయ్యాంసంపద సృష్టించటం ఆ సంపదను పేదలకు పంచడం తెలిసిన పార్టీ టీడీపీ రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్ల నిర్మాణం, జనతా వస్త్రాలు వంటి సంక్షేమం పధకాలకు నాంది పలికిన పార్టీ టీడీపీ ఐటీని అందిపుచ్చుకుని సంపద సృష్టించాం, వైసీపీ నాలు గేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారు, నీతి నిజాయితీకి మారు పేరు కుప్పం ప్రజలు, నేడు ఇక్కడ రౌడీలు పేట్రేగిపోతున్నారు, నా దగ్గర మీ రౌడీయిజం చెల్లదు. తీవ్ర వాదులపై పోరాడిన పార్టీ, రౌడీలను తుదముట్టించిన పార్టీ టీడీపీ కుప్పంలో వైసీపీ గూండాలు బహిరంగా ఒక వ్యక్తిపై దాడులు చేయటం ఓ వీడియోలో చూసి చలించిపోయా, అసలు వీళ్ల మనుషులా రాక్షసులా? పేదలను ధనికుల్ని చేసే బాధ్యత తీసుకుంటాం, నాడు దీపం పథకం గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాం. కాలేజీ సీట్లలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి మగవారితో సమానం గా ప్రోత్సహించాం ఆడిబిడ్డల్ని మహాశక్తిగా రూపొందిచేందుకు మహాశక్తి పథకం తెచ్చాంఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం,18- నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తాంఇంట్లో ఎంతమంది చదువకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద ఏడాదికి రూ. 15 వేలిస్తాం. యువతకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందజేస్తాం, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం, కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తాం పేదల్ని ధనికులుగా చేస్తాం ఇక్కడ 95 శాతం పూర్తైన హంద్రీనీవా పూర్తి చేయలేకపోయారు, నేనుంటే 3 ఏళ్లలోనే పూర్తి చేసి నీళ్లిచ్చేవాడిని ద్రవిడ యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలివ్వలేని దుస్థితి లో వైసీపీ ప్రభుత్వం ఉంది. ఉద్యోగులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే మళ్లీ టీడీపీ గెలవాలి ఎన్నికలు మరో 9 నెలలే ఉన్నాయి, మీరంతా ప్రజల కోసం, పార్టీ కోసం పని చేయండి, మిమ్మల్ని ఆదుకునే బాధ్యత టీడీపీది గత 35 ఏళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి వచ్చే5 ఏళ్లలో చేసి చూపిస్తానన్నారు.

## పాకాల సిఐగా పదవీ బాధ్యత చేపట్టిన సిఐ ఓబులేసు



పాకాల,జూన్ 15, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక పాకాల పోలీస్ స్టేషన్ లో గురువారం సి.ఐగా జి.ఓబులేసు పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సి.ఐ జి.ఓబులేసు మాట్లాడుతూ నేను చంద్రగిరి సి.ఐగా పనిచేస్తూ బదిలీపై పాకాల పోలీస్ స్టేషన్ కు సి.ఐగా రావడం జరిగిందని,ఈరోజు పదవి బాధ్యతలు చేయబడడం జరిగిందని తెలిపారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగాలకుండా నా వంతు కృషి చేస్తానని చెప్పారు.ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. నా వంతు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల ఎస్.ఐ రామకృష్ణ,ఏఎస్ఐ వెంకట రత్నం,హెడ్ కానిస్టేబుల్ సోమశేఖర్, రవి, తులసి, లక్ష్మీపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నేతల వినూత్న నిరసన

- జగన్ కు పేర్నినాని కాపలా కుక్క రాజా రెడ్డి
- పేర్నినాని చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి, చెప్పుల దండతో సత్కరించిన జనసేన నాయకులు



తిరుపతి, జూన్ 15, మనం న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రకు వచ్చిన అశేష స్పందనను చూసి తట్టుకోలేక వైసీపీ నేత పేర్ని నాని పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గురువారం తిరుపతి గాంధీ విగ్రహం వద్ద జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, బాబ్జి, కొండ రాజమోహన్, సుమన్ బాబు, మునస్వామి, బలరాం, రాజేష్ ఆచారి, హిమవంత్, మోహన్, రమేష్, కిరణ్, హేమంత్, బాలాజీ, రాజేంద్ర, పురుషోత్తం, ఆదికేశవులు, సుజిత్, షరీఫ్, మహేష్, మణి, విశ్వ, విర మహిళలు లక్ష్మి, చందన, దుర్గ మరియు జన సైనికులతో కలిసి వారు మాట్లాడుతూ ఖబడ్ధార్ పేర్ని నాని అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మంత్రి పదవి పీకేసినా పేర్ని నానికి బుద్ధి రాలేదని, బందరు రోడ్డుపై ఒంటరిగా నడిచి వెళ్లే ధైర్యం నానికి ఉందా అని, జగన్ కు పేర్నినాని ఒక కాపలా కుక్క అని, పేర్నినానికి జగన్ వేసిన మార్కులు సున్నా అని, పవన్ పై ఎన్ని విమర్శలు చేసిన సిఎం నీకు మార్కులేయడని, మా నాయకుడిపై అనిచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని నాని చిత్రపటానికి చెప్పుల దండ వేసి సత్కరించి వచ్చే ఎన్నికల తరువాత పేర్ని నానికి రాజకీయ సన్యాసం తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జన సైనికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తిరుపతి అభివృద్ధికి కార్పొరేషన్ కృషి

- కమిషనర్ హరిత రహదారుల సౌకర్యంతో ప్రజాభివృద్ధి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 15, మనం న్యూస్ : తిరుపతి అభివృద్ధికి మునిసిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తునే వుంటుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. ఏ ఊరైనా అభివృద్ధి చెందాలంటె రహదారులు చక్కగా వుండాలని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. చెన్నారెడ్డి కాలనీ, దాసరిమఠం ప్రాంతాల్లో కనెక్టవిటి రహదారుల నిర్మాణాల కోసం గురువారం సాయంత్రం కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీ శ్మశానం నుండి హరేరామ హరేకృష్ణ ఇస్కాన్ టెంపుల్ రోడ్డును కలుపుతూ స్లిప్ వే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా దాశరిమఠం ప్రాంతం నుండి డి.ఆర్. మహల్ రోడ్డును కలుపుతూ ఒక కనెక్టవిటి రహదారిని నిర్మించేందుకు ప్రణాళికను తీసుకుస్తున్నట్లు వివరించారు. చెన్నారెడ్డి కాలనీ వాసులకు డైరెక్ట్ మెయిన్ రోడ్డు యాక్సెస్ లేకపోవడంతో ఈ రోడ్డు నిర్మాణం చేయడం ద్వారా చెన్నారెడ్డి కాలనీ స్థానిక వాహనదారులకు నేరుగా మెయిన్ రోడ్డుకు ప్రయాణించేందుకు సౌకర్యంగ వుంటుందన్నారు. నగరంలో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లు మిగిలినవి కూడా పూరైతే నగర వాసులకు ఏంతో సౌకర్యవంతంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి, డిఈ మహేష్, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వైస్సార్సీపీ నాయకులు బొగ్గుల వెంకటేష్, శ్యామల, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జెట్రో సీనియర్ ప్రతినిధుల బృందం





శ్రీసిటీ, జూన్ 15, మనం న్యూస్: జపాన్ ఎక్స్టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో)కు చెందిన డైరెక్టర్ జనరల్ (చెన్నై) కౌరు షిరైషి, డైరెక్టర్ జనరల్ (అహ్మదాబాద్) తకేహికో ఫురుకావా, డైరెక్టర్ (న్యూఢిల్లీ) టాకు హిరోకి తదితర ఏడుగురు ఉన్నత స్థాయి ప్రతినిధులు బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వారికి సాదర స్వాగతం పలుకగా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) శివశంకర్ శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలతో పాటు ఇక్కడ పెట్టుబడిదారుల అనుకూల పర్యావరణ వ్యవస్థ గురించి వివరించారు. అందుబాటులో ఉన్న మౌళిక సదుపాయాలపై కౌరు షిరైషి సంతృప్తిని వ్యక్తం చేసారు. శ్రీసిటీ దేశంలోనే రెండవ అతిపెద్ద జపనీస్ టౌన్షిప్ మరియు ఇప్పటికే ఇక్కడ ఉన్న చాలా మంది జపనీస్ ఎంటర్ప్రైజెస్ తమ తయారీ కేంద్రాలను విస్తరింపజేసుకుంటున్నాయని తెలుసుకుని వారు ఆనందపడ్డారు. విదేశీ పారిశ్రామిక ప్రతినిధుల కోసం నిర్మితమవుతున్న సామాజిక మౌళిక సదుపాయాలైన సర్వీస్డ్ అపార్ట్మెంట్లు, రెస్టారెంట్లు, విద్యాసంస్థలు, వినోద సౌకర్యాలు, గోల్ఫ్ డ్రైవింగ్ రేంజ్లు మొదలైన వాటిని వారు ప్రశంసించారు. విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించగల సామర్థ్యంతో, దేశంలోని 'పది గొప్ప తయారీ ప్రదేశాలలో' ఒకటిగా అవతరించిన శ్రీ సిటీ గురించి ప్రత్యక్షంగా తెలుసుకోవడం మరియు చూడటమే వారి పర్యటన ఉద్దేశం. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా, వీరు ఎంతో ఆసక్తితో శ్రీసిటీ గురించి పలు అంశాలపై ప్రశ్నలడిగి తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. పర్యటనలో శ్రీసిటీ పరిసరాలతో పాటు కొన్ని జపాన్ పరిశ్రమలను వీరు సందర్శించారు.కాగా, జెట్రో అనేది జపాన్ మరియు ఇతర దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను ప్రోత్సహించే జపాన్ ప్రభుత్వ మద్దతు గల ప్రత్యేక సంస్థ.




# తిరుపతి అభివృద్ధికి కార్పొరేషన్ కృషి


- కమిషనర్ హరిత ఐఏఎస్
- రహదారుల సౌకర్యంతో ప్రజాభివృద్ధి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్

తిరుపతి, జూన్ 15, మనం న్యూస్: తిరుపతి అభివృద్ధికి మునిసిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తునే వుంటుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. ఏ ఊరైనా అభివృద్ధి చెందాలంటె రహదారులు చక్కగా వుండాలని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. చెన్నారెడ్డి కాలనీ, దాసరిమఠం ప్రాంతాల్లో కనెక్టవిటి రహదారుల నిర్మాణాల కోసం గురువారం సాయంత్రం కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీ శ్మశానం నుండి హరేరామ హరేకృష్ణ ఇస్కాన్ టెంపుల్ రోడ్డును కలుపుతూ స్లిప్ వే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా దాశరిమఠం ప్రాంతం నుండి డి.ఆర్.మహల్ రోడ్డును కలుపుతూ ఒక కనెక్టవిటి రహదారిని నిర్మించేందుకు ప్రణాళికను తీసుకుస్తున్నట్లు వివరించారు. చెన్నారెడ్డి కాలనీ వాసులకు డైరెక్ట్ మెయిన్ రోడ్డు యాక్సెస్ లేకపోవడంతో ఈ రోడ్డు నిర్మాణం చేయడం ద్వారా చెన్నారెడ్డి కాలనీ స్థానిక వాహనదారులకు నేరుగా మెయిన్ రోడ్డుకు ప్రయాణించేందుకు సౌకర్యంగ వుంటుందన్నారు. నగరంలో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లు మిగిలినవి కూడా పూరైతే నగర వాసులకు ఏంతో సౌకర్యవంతంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి, డిఈ మహేష్, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వైస్సార్సీపీ నాయకులు బొగ్గుల వెంకటేష్, శ్యామల, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటును పరిశీలించిన ఎంపీడీవో రమేష్ బాబు



చంద్రగిరి, జూన్ 15, మనం న్యూస్ : చంద్రగిరి శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఆయన తనయులు చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండాలని నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపును చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో నిర్వహించేందుకు చంద్రగిరి మండల ఎంపీడీవో రమేష్ బాబు, ఈవోపీఆర్డి శశిరేఖ,స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. పనపాకం పంచాయతీలో ఈనెల 19,20 తేదీలు సోమవారం, మంగళవారాలలో నిర్వహినున్నారు. అందులో భాగంగా ఏయే ఏరియాలలో మెడికల్ క్యాంపు నిర్వహించాలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో, చర్చించి స్థల పరిశీలన చేశారు. పనపాకం పంచాయితీలోని,పనపాకం హైస్కూల్, అరిగిలవారిపల్లి వద్ద ప్రాథమిక పాఠశాలలో, రవణప్పగారిపల్లి వద్ద ప్రాథమిక పాఠశాలలో,రెండేసి రోజులు పాటు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు, అందులో భాగంగా క్యాంపు నిర్వహణ ఏర్పాట్లకోసం పనపాకం హైస్కూల్, అరిగిలవారిపల్లె ప్రాథమిక పాఠశాల, రవణప్పగారి పల్లె ప్రాథమిక పాఠశాలలో నిర్వహిచాలని నిర్ణయించారు. ఈ మెడికల్ క్యాంపులో అన్ని రకాల వైద్య సేవలు అందింస్తారు. పనపాకం పంచాయతిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలని యంపిడిఓ తెపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట రత్నం, పానేటి చెంగల్రాయులు, వరలక్ష్మి, కసా గోపాల్, సచివాలయ కార్యదర్శి శిరీష, తదితరులు మెడికల్ క్యాంపు జరిగే స్థలాలను గరువారం పరిశీలించారు.

## శ్రమజీవుల అక్షరపతాకం శ్రీశ్రీ



చిత్తూరు, జూన్ 15, మనం న్యూస్ : ఛందోబద్ధ సంకెళ్లను బద్దలుకొట్టి ,సాహిత్యాన్ని సామాన్య జనం మధ్య నిలబెట్టిన ,శ్రమజీవుల అక్షర పతాకం శ్రీశ్రీ అని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా అధ్యక్షులు గంటా మోహన్ అన్నారు. మహా కవి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) వర్ధంతి కార్యక్ర మం, గురువారం ఉదయం స్థానిక పి.సి.ఆర్ జూనియర్ కళాశాలలో జరిగింది. శ్రీశ్రీ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం, గంటా మోహన్ మాట్లాడుతూ, కవిత్వంతో సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని, చైతన్యాన్ని రేకెత్తించిన మాహాశక్తి శ్రీశ్రీ అన్నారు. శ్రీ శ్రీ రచనలు విద్యార్థులు అందరూ చదవాలని కోరుతూ, మహా ప్రస్థానం పుస్తకాలను అందించారు. ప్రముఖ సాహితీవేత్త హరినాయుడు మాట్లాడుతూ, కవిత్వంలో వివిధ ధోరణులను ,శ్రీశ్రీ విలక్షణ శైలిని వివరించారు. ప్రముఖ రచయిత సి.ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ, శ్రమజీవుల పక్షాన సాహితీసేద్యం కొనసాగించిన శ్రీశ్రీ భావజాలం ఒక విప్లవమన్నారు. ఆయన సాహితీ ప్రస్థానాన్ని, సినీ రంగంలో ఆయన పయనాన్ని వివరించారు.ప్రముఖ రచయిత శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, ఆకాశ మార్గాన ఆడంబరంగా ఎగురుతున్న సాహిత్యాన్ని, భూమార్గానికి రప్పించి,భూకంపం పుట్టించిన అభ్యుదయ కెరటం శ్రీశ్రీ అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టు,సాహితీవేత్త బాలరాజు శ్రీశ్రీ కవితల్ని ,గేయాలను ఆలపించి ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు శ్యామలమ్మ, కృష్ణవేణి, అధ్యాపకులు గిరిబాబు,శ్వేత,మంజుల,సోమనాథ్, ధరణీకుమార్, నరేంద్ర , తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు



ఐరాల, జూన్ 15, మనం న్యూస్ : పూతలపట్టు నియోజకవర్గ స్థాయిలో గురువారం ఐరాల గవర్నమెంట్ స్కూల్ నందు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ప్రతి ఇంటర్ కాలేజీ నందు గ్రూపుల వారీగా ఫస్ట్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు 15 వేల రూపాయలు మరియు ప్రతి స్కూల్ నందు టెన్త్ క్లాస్ లోఫస్ట్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు 15 వేల రూపాయిలు సెకండ్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు 10 వేల రూపాయిలుథర్డ్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు 5 వేల రూపాయలు మరియు మెడల్ లు బహుకరించిన పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు ఈ కార్యక్రమంలో విద్యా అధికారులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



## గంజాయి, నాటు సారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి

- చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి



చిత్తూరు, జూన్ 15, మనం న్యూస్ : గంజాయి మరియు ఇతర ఎన్ డి పి ఎస్ నాటు సారా, అక్రమ మద్యం అక్రమ ఇసుక మరియు తదితర అంశాలపై చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చెయ్యాలి. నిఘా వ్యవస్థను బలోపేతం చేసి గంజాయి, నాటు సారా తయారీ, అక్రమ మద్యం రవాణాను అరికట్టాలి. సెబ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన గంజాయి, ఎన్ డి పి ఎస్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అక్రమ మద్యం, ఇసుక ఇతర కేసులు, నాటు సారా నిర్మూలనకు చేపట్టిన చర్యలు, బౌండ్ ఓవర్ కేసులు నమోదు మరియు ఇతర విషయాలపై సెబ్ అధికారులను ఆరా తీసి వారికి పలు సూచనలు మరియు సలహాలు తెలియచేసారు. సెబ్ పోలీస్ స్టేషన్లలో పెండింగు కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేయాలని, కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేసి ముద్దాయిలకు శిక్ష పడేలా చెయ్యాలని, డ్రగ్ పెడ్లర్స్ కు లింకై ఉన్న నిందితులను, మాదకద్రవ్యాలని సేవించే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, పాత ముద్దాయిలను బైండోవర్ చెయ్యాలని, జిల్లాలో గంజాయి తదితర డ్రగ్స్ వంటి వ్యవస్థీకృత నేర వ్యవస్థల మూలాలను పట్టాలనీ, గంజాయి రవాణా చేసినా, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నాటుసారా తయారీ, ఉత్పత్తి మరియు విక్రయ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టి పోలీసులు మరియు సెబ్ అధికారులు సంయుక్తముగా దాడులు నిర్వహించాలని, గ్రామాలలో మహిళా పోలీసులు ద్వారా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోని అక్రమ మద్యం, గంజాయి, నాటు సారా, అక్రమ ఇసుక, నిషేధిత మత్తుపదార్థాల రవాణా మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రెండు రాష్ట్రాలకు సరిహద్దు జిల్లా కనుక పక్క రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని విస్తృతంగా తనిఖీలు చేయాలని ఎస్ఇబి అధికారులను ఆదేశించారు. నాటు సారాను వీడనాడిన కుటుంబాలకు ప్రభుత్వం వారి నుండి రుణ సదుపాయాలను కలగజేసి వారికి జీవనోపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సమాజ శ్రేయస్సును దెబ్బ తీసే గంజాయి, నాటుసారా అక్రమ మద్యం నిర్మూలనలో పోలీస్ శాఖ, ఎస్ఈబి భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో నార్కోటిక్స్, (అక్రమ మద్యం), అర్రక్ (నాటు సారా)ను పట్టుకోవడంలో ఉత్తమ పనితీరు కనబ ర్చిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఎస్పీ అడిషనల్ ఎస్పీ ఎఈబి శ్రీ లక్ష్మి సమక్షంలో ప్రశంసా పత్రాలను అందజేసి వారికి ప్రత్యేక అభి నందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ సెబీ ఎస్ఇబి శ్రీలక్ష్మి, ఎస్ఇబి ఎస్ఏఈఎస్ అయేషా బేగం, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పని దినాలు కల్పించడంలో కొన్ని మండలాలు ఎందుకు వెనుకబడుతున్నాయి

చిత్తూరు, జూన్ 15, మనం న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో జిల్లాలో కొన్ని మండలాలు లేబర్ బడ్జెట్లో వెనుకబడి ఉండడం పై ఏ పి ఎం ల పని తీరుపై జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అసహనం వ్యక్తం చేసారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నుండి వర్చువల్ విధానంలో అన్ని మండలాల ఎం పి డి ఓ లు, ఏ పి ఓ లు, ఎంఈఓలు, సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ పురోగతి, నాడు – నేడులో భాగంగా ఐ ఎఫ్ బి ప్రిపరేషన్, గడప గడపకు మన ప్రభుత్వంలో పురోగతి,ఎంపి ల్యాడ్స్ సంబంధించిన పురోగతి పై సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో కలసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి ఏపిఓ లు, క్షేత్ర స్థాయిలో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ ఉపాధి పని దినాల కల్పన లో కొన్ని మండలాలు మెరుగైన స్థానంలో ఉండగా తగినంత సిబ్బంది కలిగిన మండలాలు కూడా వెనకబడి ఉండడం పై, ఏపిఓ లు ఉపాధి పనుల కల్పన, పని దినాల పెంపు తదితర అంశాల పై శ్రద్ధ పెట్టకపోవడం పై అసహనం వ్యక్తం చేసారు. ఎంపిడిఓ లు ఉపాధి పని దినాల పెంపునకు సంబంధించి వారి మండల పరిధిలో ఏ పంచాయతీలో సమస్యలు ఉన్నాయో గుర్తించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఎస్ఈ లు చంద్రశేఖర్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, డ్వామా పిడి గంగా భవానీ, సిపిఓ ఉమా దేవి, డిపిఓ లక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణా రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాసులు,డిఆర్డిఏ ఏపిఎం రవి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు నిలయంగా చిత్తూరు నగరం







- ఖాళీ స్థలం కల్పిస్తే కబ్జానే
- రాత్రికి రాత్రి చదును చేసి దర్జాగా దోపిడి
- నిద్ర వ్యవస్థలో రెవెన్యూ శాఖ

చిత్తూరు, జూన్ 15, మనం న్యూస్ : భూకబ్జాలకు నిలయంగా చిత్తూరు నగరం రోజురోజుకి మితిమీరిపోతుంది. చిత్తూరు నగరపాలక సంస్థ ఏర్పాటు అయినాక చిత్తూరు నగరానికి నలువైపులా నాలుగు లైన్ల రహదారి విస్తరణతో చిత్తూరు నగర శివారులో ఎక్కడ ప్రభుత్వ భూమి అయినా సరే, ఇతర వ్యక్తులకు సంబంధించిన భూములైన సరి తాము అనుకున్నదే తడవుగా కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకుంటూ కొంతమంది దౌర్జన్యంగా దర్జాగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో చిత్తూరు నగరం మొత్తానికి నూతనంగా నాలుగు లైన్ల రహదారులు నిర్మాణాల్లో ఉన్నాయి. దీంతో ఇంటి స్థలాలైన డీకేటి భూములైన విపరీతంగా డిమాండ్తో పాటు ధరలు పెరిగింది. దీన్ని కొంతమంది చోటా బడా నాయకులు కబ్జాలు చేస్తూ, నకిలీ పట్టాల సృష్టిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. వీరిని సంబంధిత భూ హక్కు దారులు ఎదురు తిరిగిన దౌర్జన్యాలకు దిగి వారిని బెదిరిస్తూ ఉండడంతో ఏమి చేయలేక పోతున్నారు. కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారుల సైతం రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారు. ఇటీవల చిత్తూరు నగరంలోని ప్రశాంత్ నగర్, వైఎస్ఆర్ కాలనీ, తేనె బండ ఇందిరమ్మ కాలనీ, తదితర ప్రాంతాల్లో దర్జాగా నకిలీ పట్టాలు సృష్టించి లక్షల్లో అమ్ముకుంటున్నారు. కొండల గుట్టలను చదును చేసి కబ్జా చేస్తున్నారు. తీరా ఆరా తీస్తే నకిలీ పట్టాలు గుట్టు రట్టు అవుతుంది. దీంతో లబ్ధిదారులు సైతం అంటున్నారు. ఇటీవల తేనె బండ తిమ్మసముద్రం, ఇంద్రమ్మ కాలనీలో రాత్రికి రాత్రి ప్రభుత్వ స్థలమైన, పేదలకు కేటాయించిన ఇంటి పట్టాలు ఉన్నా సరే భూములను కబ్జా చేసేస్తున్నారు. కొంతమంది ఈ తతంగం ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఇది ప్రభుత్వ స్థలం అంటూ కొన్నిచోట్ల బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే చాలా వరకు కబ్జాలకు గురవుతున్న కొంతమంది క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోక పోవడంతో ఎంతో కొంత వారికి చెల్లించి తమ ఆధీనంలో ఉంచుకుం టున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టినా ఆక్రమణ దారులు పట్టించుకోకుండా తమ పనులు కానిస్తున్నారు. భూ కబ్జాలో దౌర్జన్యాలపై సామాజిక మాధ్యమంలో వస్తున్న వార్తలను చూసి ఉన్నతాధికారులు స్పందిస్తున్న కింది స్థాయిలో ఉన్న అధికారులు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఆక్రమ దారులకు కొమ్ముకాస్తున్నారు. దీనిపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన పేదలకు న్యాయం చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు. నకిలీ పట్టాలపై, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చిత్తూరు తాసిల్దార్ కిరణ్ కుమార్ ను వివరణ కోరగా ఇటీవల చిత్తూరు మండలంలో ఆక్రమణలకు ఇంటి స్థలాలు గురైందని, ప్రభుత్వ భూమి కబ్జాలు చేస్తున్నారని ఫిర్యాదుల వచ్చాయి. అవకతవకలపై 16వ తేదీ నుంచి స్పెషల్ టీంలు వేయడం జరుగుతుంది. ఈ టీం ఇందిరమ్మ లేఅవుట్, పట్టాలపై పరిశీలన చేస్తుంది. వీటిపై విచారణ జరిపి నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటాం. అధికారులకు లబ్ధిదారులుసహకరించాలి. వైఎస్ఆర్ కాలనీ, కోడిగుట్ట లేఅవుట్ ఇందిరమ్మ లేఅవుట్లలో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. విచారణ కమిటీ ద్వారా నివేదికల తయారుచేసి చర్యలు తీసుకుంటాం.

## ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు వేగవంతం చేసి సెప్టెంబర్ 15 లోపు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి



- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి
- సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన పై దృష్టి పెట్టండి
- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, జూన్ 15, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల, గర్భిణీ స్త్రీల ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అధికారులు శ్రద్ధ చూపాలని , సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ధ్యేయంగా పనిచేయాలని, ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేసి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, జగనన్న సురక్ష పై సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి వర్చువల్ విధానంలో జగనన్న సురక్ష కార్యక్రమ సన్నద్ధత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికలపై, రెవెన్యూ అంశాలైన రీ సర్వే, గృహ నిర్మాణ శాఖ కు సంబంధించి ఇంటి స్థలాలు, గృహ నిర్మాణ పురోగతి, పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కింద ప్రాధాన్యతా భవనాలు పురోగతి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అంశాలపై సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి గారు జాయింట్ కలెక్టర్ డి కే బాలాజీ తో కలసి కలెక్టరేట్ కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమ సన్నద్ధతపై సమీక్షిస్తూ జిల్లా, మండలం సచివాలయం వారీగా ఎంపిడిఓలు, తాశిల్దార్లు శిక్షణ కార్యక్రమాల రూప కల్పన చేసి సంబంధిత అధికారులకు, వాలంటీర్లకు శిక్షణ పూర్తి చేయాలని, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్లు సచివాలయం పరిధిలోని వాలంటీర్లకు, సంబంధిత అధికారులకు శిక్షణ పూర్తి చేయాలని సూచించారు. వాలంటీర్లు వారి పరిధిలోని అన్ని గృహాలను సందర్శించి అర్హులైన లబ్ధిదారులు ఇంకనూ మిగిలిపోయి ఉంటే వారికి వివిధ పథకాలకు సంబంధించిన పది రకాల సర్టిఫికేట్లను గతంలో పొందకుంటే వాటిని జగనన్న సురక్ష శిబిరంలో అందించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని తొందర్లో ప్రారంభిస్తున్నారని ఈ లోపు శిక్షణ పూర్తి చేసి అన్ని విధాల సిద్ధంగా ఉండాలని అన్నారు. మార్గదర్శకాల మేరకు అనుసరించాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు జిల్లా కలెక్టర్ వివరిస్తూ గత సంవత్సరం కూలీల హాజరు పురోగతికి మించి ఈ సంవత్సరం లక్ష్య సాధన చేస్తామని తెలిపారు. సి ఎస్ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్, ఏఎన్ఎం అనీమియాతో బాధ పడుతున్న 0–5 సం. ల పిల్లలు, కౌమార దశలో అమ్మాయిలు 10–19 సం. వారు, 15–49 సం. ల గర్భిణీలు, స్టంటేడ్ పిల్లలు, ఎదుగుదల లోపంతో బాధపడుతున్న పిల్లల ను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఒకే సమాచార వ్యవస్థతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం ప్రధానంగా అనీమియా తో బాధ పడుతున్న పిల్లలకు, ఎత్తు తక్కువ ఎదుగుదల లోపం గల పిల్లలకు అంగన్ వాడి నుండి చిక్కిలు, పాలు, గుడ్లు, వై యస్ ఆర్ సంపూర్ణ పోషణ, గర్భిణి స్త్రీల లో పోషకాహార లోపం తగ్గించడానికి అవసరమైన ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ, వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ సక్రమంగా అందేలా సచివాలయం పరిధిలో తరచూ పర్యవేక్షణ వుండాలని అన్నారు.రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో రాళ్ళు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని అన్నారు. రెండవ దశ రీ సర్వే గ్రామాల్లో గ్రౌండ్ వ్యాలిడేశన్, ట్రూతింగ్, వెక్టరైజేషన్ తదితర అంశాలు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని, విలేజ్ సర్వేయర్ లాగ్ఇన్, విఆర్ఓ లాగ్ఇన్, తాసిల్దార్ లాగ్ఇన్ లలో ఉన్న అప్రూవల్ లు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. డిఎల్ఆర్, ఫైనల్ ఆర్ ఓ ఆర్ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. మొదటి దశలో రీ సర్వే పూర్తి అయిన 69 గ్రామాల్లో ఎల్పీ ఎం ఆధారిత భూముల రిజిస్ట్రేషన్, ఖాతా మార్పులు చేర్పుల సేవలు సంబంధిత గ్రామ సచివాలయాలలో ప్రజలకు అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో రాష్ట్రంలో త్వరలోనే చేపట్టబోతున్న 5లక్షల గృహ ప్రవేశాలలో భాగంగా మన జిల్లా లక్ష్యాలను అందిపుచ్చుకుని పురోగతి సాధించాలని అన్నారు. అలాగే త్రాగు నీటి కనెక్షన్స్, విద్యుత్ కనెక్షన్, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు ఏర్పాటు, మ్యాజిక్ సోక్ పిట్ లు ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాల కల్పన జరగాలని అన్నారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు వేగవంతం చేసి సెప్టెంబర్ 15 లోపు పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జలజీవన్ మిషన్ పనులు లక్ష్యం మేరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరు గత సంవత్సరం సాధించిన ప్రగతికి మించి పురోగతి ఉండేలా పనితీరు ఉండాలని సూచించారు. నరేగా కింద హార్టికల్చర్ లక్ష్యాలను సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని తెలిపారు.ఈ సమీక్షలో ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, ఎస్డిసి శ్రీనివాసులు, సిపిఓ అశోక్ కుమార్, డి ఇ ఓ శేఖర్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర రావు, డిఎంహెచ్ఓ శ్రీహరి, డిపిఓ రాజ శేఖర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా జిఎస్ డబ్ల్యుఎస్ అధికారి సుశీల దేవి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కవరేజి లక్ష్యాలను కూడా అధిగమించాలి

- ఉద్యాన పంటల లక్ష్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పురోగతి సాధించాలి
- గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన పనుల వివరాలు, పురోగతి ఆన్‌లైన్‌లో ఖచ్చితంగా నమోదు కావాలి
- విధుల నిర్వహణలో లక్ష్యాల మేరకు పురోగతి లేకుంటే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్



తిరుపతిటౌన్, జూన్ 15, మనం న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభా వంతుల కవరేజీ, ఉద్యాన పంటల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి లక్ష్యాల మేరకు సాధించాలనీ, గడప గడపకు మన ప్రభు త్వం కింద మంజూరైన పనులలో పురోగతి తప్పక ఉండాలని, వాటి వివరాలను ఆన్లైన్లోఖచ్చితంగా నమోదు చేయాలని, విధుల నిర్వహణలో లక్ష్యాల మేరకు పురోగతి లేకుంటే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై, గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ గారు పథక సంచాలకులు డ్వామా శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ, ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ విజయకుమార్, సిపిఓ అశోక్ కుమార్తో కలిసి వర్చువల్ విధానంలో సంబంధిత అధికారులు ఎంపిడిఓలు, సహాయ పథక సంచాలకులు, సహాయ ప్రాజెక్టు అధికారులు, ఆర్డబ్ల్యూస్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో గడచిన వారం నుండి నేటి గురువారం వరకు వారు సాధించిన పురోగతిపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులలో కూలీల హాజరు 1.25 లక్షలకు అందిపుచ్చుకునేల చర్యలు చేపట్టాలని, పని దినాలు పెరగాలని అన్నారు. ఆ దిశగా ఎంపిడిఓ లు పురోగతి సాధించేలా, గ్రామ పంచాయతీ వారీగా ఫీల్ అసిస్టెంట్లు, సంబంధిత ఏపీఓ తదితర అధికారులతో సమీక్షించుకుని ప్రణాళికా బద్ధంగా పనిచేసి పురోగతి సాధించాలని అన్నారు. హార్టికల్చర్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి మండలంలోని అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. చంద్రగిరి చిల్లకూరు కేవిబి పురం, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి రూరల్, వరదయ్య పాలెం, వెంకటగిరి, ఎర్రవారి పాలెం మండలాలు పురోగతి సాధించేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతే కాకుండా ఎస్సీ ఎస్టీ కుటుంబాలు కూడా నిబంధనల మేరకు కవర్ అయ్యేలా గ్రామ పంచాయతీ వారీగా గుర్తించి వారికి పనులు కల్పించి పని దినాలు మెరుగ్గా కల్పించాలని తెలిపారు. జిల్లా లో ప్రస్తుతం సరాసరి కూలీ రూ.263 ఉందని, జిల్లాలోని అన్ని మండలాలు రాష్ట్రం నిర్దేశాల మేరకు ఉండాల్సిన సరాసరి కూలీ రూ.272 సాధించేలా కృషి చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన పనులు సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా పురోగతిలో ఉన్న పనులు రోజువారీగా స్టేజి కన్వర్షన్ ఉండేలా పనితీరు ఉండాలని చేసిన పనికి సంబం. దించి పురోగతి వివరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలనీ, అలా చేయని పక్షంలో సదరు అధికారులు బాధ్యు లవుతారని ఎంపీడీవోలు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పూర్తి నిబద్ధతతో పని చేసి పురోగతి సాధించాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీవో, ఏపీడి లు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కరుణ కుమార్



చిత్తూరు, జూన్ 15 , మనం న్యూస్ : న్యాయ పరమైన చట్టాల పై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉద్యాన భవనం నందు జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ,పశు సంవర్ధక శాఖ జెడి.ప్రభాకర్,పట్టు పరిశ్రమ శాఖ జెడి.శోభారాణి,ఎపి యం ఐ పి. పిడి.రమణా రెడ్డి,ఉద్యాన శాఖ ఏ డి.కోటేశ్వరావు లతో కలసి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో రైతులకు పొందు పరిచిన హక్కులు చట్టాల పై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు అభివృద్ధి చెందుతూ చుట్టుపక్కల రైతులను అభివృద్ధి చేయవలసి బాధ్యత రైతుల పై ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే సంక్షేమ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులు రైతులకు సూచించే సలహాలు,చుచనాలను పాటించి అధిక దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందాలన్నారు. ప్రధాన పంటలతో పాటు చిరుధాన్యాలు పంటలపై రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులకు సూచించారు. ఎరువులు, విత్తనాలు వ్యవసాయ యంత్ర పరికరాలు కొనుగోలు చేసేటప్పుడు గ్యారెంటీ – వారంటీకి సంబంధించి రైతులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా రైతులు ఉచితంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారంగా తమ ఆస్తులను పిల్లల పేరు పై వీలునామా ను వ్రాయించిన ఎడల పిల్లలు తల్లిదండ్రుల బాగోగులను చూసుకోకున్న ఎడల తిరిగి పిల్లల నుంచి వీలునామాను రద్దు పరచుకునే విధంగా రాజ్యాంగం లో చట్టం ఉందన్నారు. పశుసంవర్ధక శాఖ జెడి మాట్లాడుతూ ఆవులు ఎద్దులు, గొర్రెలు, మేకల నట్టల నివారణ కార్యక్రమం జిల్లాలో ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, రైతులందరూ దీని ఉపయోగించుకోవాలన్నారు. వైఎస్సార్ పశు బీమా పథకంకు సంబంధించి మీ సమీపంలోనే ఆర్బికే కేంద్రాల్లో ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ ను సంప్రదించి పశువులు బీమా చేసుకోవాలన్నారు. దీనివల్ల అనివార్య కారణాల తో పశువులు మరణించిన యెడల రైతులకు పూర్తి బీమా 24 గంటల్లో అందజేయడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూగజీవుల ఆరోగ్యం కోసం పశు సంచార వైద్య వాహనాన్ని ఏర్పాటు చేసిందని, 1962 కు కాల్ చేసిన వెంటనే ఆ వాహనం మీ ఇంటి వద్దకు వచ్చి పశువులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ జిల్లాలో 72 వేల హెక్టార్లలో వివిధ రకాల పండ్ల తోటలు పెంపకం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పండ్ల తోటలు పెంపకంలో భాగంగా 300 ప్యాకేజ్ హౌస్ లను రైతు నిర్మాణం నిర్మించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఐపి పిడి మాట్లాడుతూ జిల్లాలో 7000 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేయాలని లక్ష్యం కాగా ఇప్పటికీ జిల్లాలోని ఆర్ బి కే ల ద్వారా 10,500 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేసుకునేందుకు రైతులు ఆర్ బి కె ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. అంతకు ముందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, పట్టు పరిశ్రమ,పశు సంవర్ధక, ఉద్యాన, ఏ.పి.యంఐ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా జడ్జి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ పర్యవేక్షకులు రాఘవులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసిన మంత్రి

• శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా చరణ్

ఎమ్మిగనూరు, జూన్ 15, (మనం న్యూస్) : పట్టణంలోని సంజీవ నగర్ కాలనీ నందు 25, 26, 27 వ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఉషా చరణ్, పట్టణంలోని సంజీవ నగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి వర్యులు తనిఖీ చేసి పౌష్టికాహారం కేంద్రంలో వారు పెడుతున్న ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లల మానసిక అంశాలను గమనిస్తూ ఉండాలని మంత్రి వర్యులు అన్నారు. కేంద్రంలో ఉన్న పౌష్టిక ఆహారం గుడ్లు, చిక్కి, పాలు, బియ్యం, మొదలగు వాటిని తనిఖీ చేసి గర్భిణీల స్త్రీలకు నాణ్యతమైన పౌష్టికాహారం అందజేయాలని అధికారులకు సూచించారు. పిల్లలను అక్షరాలు, రైమ్స్ వారితో చెప్పించారు. కేంద్రంలో ఉన్న ఇద్దరు చిన్నారులను వారి శరీరం బరువును మంత్రివర్యులు స్వయంగా పరిశీలించారు. చిన్నారుల బరువు తగ్గుదల గల కారణాలను విశ్లేషించి తదనుగుణంగా పోషక ఆహారాన్ని అందించాలని మంత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉంటున్న పిల్లల బరువు, ఎదుగుదల తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దష్టి సారించాలని మంత్రి వర్యులు తెలిపారు. నిరంతరం అంగన్వాడి కేంద్రాలను ఉన్నత అధికారులు తనిఖీలు చేయాలన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సంబధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం మంత్రి వర్యులు రిజిస్టర్లను హాజరు పట్టికను మంత్రి వర్యులు పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా మహేశ్వరమ్మ, సిడిపిఓ సఫర్ నిషా బేగం, సీనియర్ సహాయకులు జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.






## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



ఓర్వకల్లు, జూన్ 15, (మనం న్యూస్) : తండ్రి మందలించాడని మనస్థాపం చెంది ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని నన్నూరు గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు, గ్రామానికి చెందిన తెలుగు మద్దిలేటి కుమారుడు మహేష్(20) తన తండ్రి పనికి వెళ్ళమని మందలించడంతో మనస్థాపం చెంది గ్రామంలోని తెలుగు రామకష్ణ కళ్ళంలో పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా కోలుకోలేక అదేరోజు రాత్రి మతి చెందాడు. మతుడు అవివాహితుడు. గురువారం మతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జున పేర్కొన్నారు.

## డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన గౌరు



నందికొట్కూర్, జూన్ 15, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలో గురువారం నాడు ఐ కేర్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం కోసం ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై, ఐ కేర్ డెంటల్ హాస్పిటల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి.. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరు వెంకట్ రెడ్డి. నందికొట్కూరు పట్టణ ఎస్ఐ వెంకటరమణ ఐ కేర్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ హరి దుశ్శాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డెంటల్ హాస్పిటల్ డాక్టర్ హరి, భాస్కర్ రెడ్డి, ముర్తుజ వలి, జయ సూర్య, లాయర్ జాకీర్, షకీల్ అహ్మద్, నిమ్మకాయల రాజు, కలాకర్, కిరణ్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి కుల కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి



కర్నూల్ సిటీ, జూన్ 15, (మనం న్యూస్) : బీసీ కుల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని అదే విధంగా పిజి చదువుతున్న బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం కొనసాగించాలని విజయవాడలోని బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్, బిసి కార్పొరేషన్ ఎండి పి అర్జున్ రావుని కలిసి వినతి పత్రం అందజేసిన బీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ కార్యదర్శి కే. రామకష్ణ ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ బీసీలకు ఆర్థిక అభివద్ధి కోసం బీసీ కుల కార్పొరేషన్లకు వెంటనే నిధులు కేటాయించి బీసీలను ఆదుకోవాలని కోరారు . బీసీ హాస్టల్స్‌లో మౌలిక వసతులు కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి హాస్టల్‌ల అభివద్ధిని చేయా లని కళాశాల హాస్టల్‌లకు సొంతభవనాలు ఏర్పాటు చేయా లని కోరారు. స్పందించిన బి.సి.సంక్షేమ శాఖ డైరెక్టర్ సమస్య లను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని విద్యార్థి యువజన సంఘం నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు సోమన్న పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎమ్మిగనూరు, జూన్ 15, మనం న్యూస్ : పట్టణంలోని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మాదిగ ఆధ్వర్యంలో నూతనంగా తహసిల్దార్గా విచ్చేసిన కే.ఆంజనేయులుని గౌరవప్రదంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామ తీర్థం అమ్రేష్ మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ మాదిగలు మాట్లాడుతూ మండలంలో రైతులు ఇబ్బంది పడకుండగా అసలైన లబ్ధిదారులకు పట్టాదార్ పాస్బుక్ విషయాల్లో, గ్రామంలో పట్టాల విషయంలో పారద ర్శకంగా ప్రజలకు పాలన అందించాలని కోరారు, దళితులకు రావలసిన సంక్షేమ పథకాలు వారికి తెలియజేసి అండగా ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాలూక ప్రధాన కార్యదర్శి సుమాల చార్లెస్ మాదిగ, గోనెగండ్ల మండల అధ్య క్షుడు కులమాల లోకేష్ మాదిగ, అధ్యక్షులు కైరవడి రూబెన్, గుడికల్లు గ్రామ నాయకులు ఆనందు, పార్లపల్లి గ్రామ నాయకులు రాజేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పే స్కేల్ అమలు చేయాలి





• వీఆర్‌ఏల సంఘం కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అంజి

పత్తికొండ, జూన్ 15, (మనం న్యూస్) : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ పరిధి లో గల పత్తికొండ పట్టణం అంబేద్కర్ సర్కిల్ నుండి స్థానిక సాయిబాబా టెంపుల్ వరకు వీఆర్‌ఏల సంఘం అద్వరయం లో ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక సాయిబాబా టెంపుల్ ఆవరణంలో వీఆర్‌ఏలకు పే స్కేల్ పై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు పత్తికొండ డివిజన్ అధ్యక్షుడు రమేష్ అధ్యక్షత వహించగా ఈ సదస్సును ఉద్దేశించి వీఆర్‌ఏల సంఘం కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అంజి, సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఈరన్న మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు తను పాద యాత్ర చేస్తున్న సందర్భంలో, గ్రామ సేవకులు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరించాలని విజయవాడ అలంకార్ సెంటర్లో దీక్షలు చేస్తున్న సందర్భంలో అప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న జగన్మోహన్ రెడ్డి మీకు నేనున్నాను, నేను విన్నాను, మన ప్రభుత్వమూ వచ్చిన వారంలోపే గ్రామ సేవకులకు పే స్కేలు, ఇచ్చి నామినీ లను రెగ్యులర్ చేస్తాను, ప్రమోషన్లు కల్పిస్తామని, వార సత్వం కొనసాగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్న వీఆర్‌ఏల సమస్యలు ఒకటి కూడా పరిష్కరించక పోగా ఉన్న జీవోలోనే కోత పెడుతూ వీఆర్‌ఏల నుండి ఒక్క విఆర్ఏ తో 19500 రూ రికవరీ చేసుకోవడం, జీతాలు పెంచక వీఆర్‌ఏలు అప్పుల లో కూరకపోవడం, నామినీ గా ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న రెగ్యులర్ కాకపోవడం, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయక విద్యా అర్హత ఉండి కూడా ప్రమోషన్ లేక అయోమయం పరిస్థితి లో ఆంధ్రప్రదేశ్ వీఆర్‌ఏలు ఉన్నాము అని వాపోయారు. తెలంగాణ ప్రభుత్వము గ్రామ సేవకులకు పే స్కేలు, 55 సంవత్సరాలు పైబడిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ,ప్రమోషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఏ ల జీవితాల్లో వెలుగు నింపారు. తెలంగాణ ప్రభుత్వం కన్నా మిన్నగా చేస్తామని చెప్పినటువంటి జగన్మోహన్ రెడ్డి తక్షణమే వీఆర్‌ఏలకు న్యాయం చేయలి. తెలంగాణలోన విఆర్ఏ లకు ఏ విధంగా న్యాయం చేశారో ఆంధ్రప్రదేశ్ లో కూడా అదే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ప్రభుత్వం స్పందించకపోతే పోరాటానికి వెళ్తామని హెచ్చరించారు. ఈ సదస్సులో సిఐటియు మండల అధ్యక్షుడు కాశి విశ్వనాధ్ వీఆర్‌ఏల సంఘం జిల్లా నాయకులు కోసిగి రాజు పత్తికొండ డివిజన్ నాయకులు అశోక్, దామోదర్, చెన్నప్ప, రాజశేఖర్, నరసింహ, శ్రీనివాసులు, సూరి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని విద్యా సంస్థలను సీజ్ చేయాలి

నంద్యాల ప్రతినిధి, జూన్ 15, మనం న్యూస్ : గుర్తింపు లేని విద్యా సంస్థలను సీజ్ చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక నంద్యాల నగరంలోని ఏ.పి.టి.ఎఫ్ కార్యాలయం నందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు మాట్లాడుతూ స్థానిక నంద్యాల పట్టణంలోని కొన్ని ప్రైవేటు విద్యా సంస్థ లు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా విద్యా సంస్థలు చలామణి చేస్తున్నారు నేటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన జాతీయ విద్యా విధానం అమలు ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ మొదటి ఆమోద రాష్ట్రంగా గుర్తించబడి దౌర్భాగ్యం స్థితిలో ఉన్నది ఇలాంటి తరుణంలో ఉన్న అరకోర నిబంధనలను తూట్లు పొడిచే విధంగా నేడు విద్యార్థులకు అన్యాయం చేసే విధంగా కొన్ని ప్రైవేట్ గుర్తింపు లేని పాఠశాలలో వెలుగులోకి వచ్చాయి .దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని అలాంటి పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండి రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఎటువంటి గుర్తింపు లేకుండా పాఠశాలలు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆయన తెలియజేశారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి అలాగే మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకొని అలాంటి పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకునే విధంగా దష్టి పెట్టాలని హెచ్చరించారు. లేని పక్షంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశల వారీగా పెద్ద ఎత్తున పోరాటంలో కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు.




## ఘనంగా దండు వీరయ్య మాదిగ జన్మదిన వేడుకలు




కర్నూలు సిటీ, జూన్ 15, (మనం న్యూస్) : ఎపియంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ జన్మదిన వేడుకలు కర్నూలు జిల్లా కమిటి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపియంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ వెంకటాద్రి మాదిగ ఆధ్వర్యంలో దండు వీరయ్య మాదిగకు పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వెంకటాద్రి మాదిగ మాట్లాడుతూ ఉద్యామాల సూరుడు ఆలుపేరగని పోరాట యోదుడు ఎపియంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగని, కొనియాడారు. మాదిగల కోసం మన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యామాలు చేస్తూ, మాదిగలను చైతన్యం చేయడం జరిగిందని, ఆయన అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో ఎపియంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు భైరాపురం రాజు, రాముడు, శీను, మధుసుధన్, ఆంజి, రవి, రత్నం, చెర్రీ, తేజ, కస్తూరి, తదితరులు పాల్గొన్నారు.

## 'పది'లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

• టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అవార్డులు




నంద్యాల ప్రతినిధి, జూన్ 15, మనం న్యూస్ : నంద్యాల నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాల, ఇంటర్ లో ఈ సంవత్సరం ఉన్నతమైన మర్క్స్ సాధించిన విద్యార్థులకు సత్కారాలు స్థానిక గర్ల్స్ హైస్కూల్ నందు నిర్వహించిన జగన్ అన్న ఆణిముత్యాలు-2023 కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి అందజేశారు. నంద్యాల నియోజకవర్గంల పదవ తరగతి ఫలితాల్లో మొదటి ర్యాంక్ సాధించిన ఏపి మోడల్ స్కూల్ విద్యార్థిని చాకలి రాజేశ్వరి కి ఆర్థిక బహుమతి 15,000/- ,రెండవ ర్యాంక్ హై స్కూల్ విద్యార్థి శేషు ఫణి కి 10,000/-, మూడవ ర్యాంక్ దీబగుంట్ల విద్యార్థి గోస ప్రణయ్ కుమార్‌కి 5000/- రూపాయలు అందజేశారు. ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కోడుమూరి పూజిత కు 15,000/-,రెండవ ర్యాంక్ ప్రభుత్వ జూనియర్ కలశాల విద్యార్థిని మౌనిక కు 15,000/-,మూడవ ర్యాంక్ విద్యార్థిని షేక్ హుసేన బీ కు 15,000/- ఆర్థిక బహుమతి అందజేశారు. ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి,మున్సిపల్ చైర్మెన్ మాబునిస్స,డిఇఓ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?




నందికొట్కూరు టౌన్, జూన్ 15, (మనం న్యూస్) : స్థానిక నందికొట్కూరు పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు దగ్గర అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించడం జరిగినది. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నందికొట్కూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు మదర్ బి, అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు. వి. ఏసురత్నం, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు కే. భాస్కర్ రెడ్డి, సిఐటియు నందికొట్కూరు టౌన్ కార్యదర్శి, గోపాలకష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కనీస వేతనం పెన్షన్ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైయస్సార్ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే అంగన్వాడి, వర్కర్లకు తెలంగాణ కన్నా ఎక్కువ జీతాలు ఇస్తామని మాట ఇచ్చాడు, కానీ నాలుగు సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడి వర్కర్స్ కి ఇచ్చిన మాట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకోలేక పోయారు. అంగన్వాడి వర్కర్స్ కు వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని గ్యాసు ప్రభుత్వమే సరఫరా చేయాలని, 2017 నుండి పెండింగ్లో ఉన్న టీఏలను ఇవ్వాలని, సర్వీసులో ఉండే చనిపోయిన అంగన్వాడి వర్కర్ల కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించి బీమా సౌకర్యం ఇవ్వాలని ప్రభుత్వం సప్లై చేస్తున్న లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని ఆయిలు కందిపప్పు క్వాంటిటీ పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో పోటీపడి బ్రతకలేక అంగన్వాడి వర్కర్స్ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్కటీ అమలు చేయకుండా అంగన్వాడి వర్కర్స్ శ్రమను దోచుకునేటువంటి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ ఈరోజు అంగన్వాడి వర్కర్స్‌కు ఏం సమాధానం చెప్తారని వారు అన్నారు. అంగన్వాడి వర్కర్స్ పైన రాజకీయ వేధింపులు లేకుండా చూడాలి. ప్రమోషన్లలో రాజకీయ జోక్యం ఉండరాదు. అంగన్వాడి వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల ఇవ్వాలి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి. సెంటర్లో నిర్వహణకు చేతు నుంచి డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి అంగన్వాడి వర్కర్లకు ఉంది అంగన్వాడి సెంటర్లను పరివేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎమ్మార్వో ఎంపీడీవో రాజకీయ నాయకులు అనేక మంది విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమాన పరుస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది తగదు. అనేక సంవత్సరాలుగా గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు తల్లిలాగ సేవలు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని వస్తున్నటువంటి అంగన్వాడి వర్కర్ల పైన ఈ విధమైనటువంటి వేధింపులు సరికాదని వారు అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మికి ఇవ్వడం జరిగినది. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నంది కొట్కూరు మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, నాగన్న, ఉస్మాన్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు రాములమ్మ, నాగరత్నమ్మ, సుబ్బమ్మ, లక్ష్మి కుమారి, శ్రీదేవి, స్వాతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## మహిళల రక్షణగా దిశ యాప్



గోనెగండ్ల, జూన్ 15, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్లలోని వైయస్సార్ సర్కిల్ సమీపంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ సీతారామయ్య, ఎస్.ఐ తిమ్మారెడ్డిల ఆధ్వర్యంలో దిశా యాప్ డౌన్లోడ్‌పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనెగండ్లలోని పలు రహదారులపై మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది వాహనదారులకు ప్రజలకు దిశా యాప్‌పై అవగాహన కల్పిస్తూ యాప్ డౌన్లోడ్ చేయించి దిశా అప్ ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సీతా రామయ్య మాట్లాడుతూ దిశా యాప్ ప్రాముఖ్యత మహిళల భద్రత మరియు రక్షణ కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు నేరుగా సమీపంలోని పోలీస్ స్టేషన్ల నుండి సహాయం కోరవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు దిశ యాప్ డౌన్లోడ్ చేసుకుని సద్వినియం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాఘవుడి సన్నిధిలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్



మంత్రాలయం, జూన్15, మనం న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ కుటుంబ సభ్యులతో గురువారం వచ్చారు. వీరికి మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహా స్వామి ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి ప్రసాదం అందించారు. వీరి వెంట తహశీల్దార్ చంద్రశేఖర్, సిఐ శ్రీనివాసులు, బిందు మాధవ్, తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేని పత్తి విత్తనాలు సీజ్






ఆదోని, జూన్ 15, మనం న్యూస్ : మండలంలోని పెద్ద హరి వాణం గ్రామంలో బన్నీ మహంకాళి అమ్మ దేవి ట్రేడర్స్ లో అను మతులు లేని పత్తి సీడ్ విత్తనాలను వ్యవసాయ అధికారులు గురువారం తనిఖీలు చేసి స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. 289 పత్తి విత్తనాల ప్యాకెట్లు స్వాధీనం చేసుకునగా దాదాపు రూ,,2,46,517 విలువ గెలవని ఏడిఏ గిరీష్ తెలిపారు. సీజ్ చేసిన పత్తి విత్తనాల ప్యాకెట్లను ఈసీ యాక్ట్ 1955 ప్రకారం సెక్షన్ 6ఏ1 లోబడి జాయింట్ కలెక్టర్ కోర్టు నందు సమర్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బాలాజీ అగ్రికేం ఎన్పీకే మిక్సర్ ప్లాంట్ నందు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా విచ్చేసిన అబ్జర్వర్ హిమాన్షు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గిరీష్,మండల వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ రెడ్డి పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి మూడు సంవత్సరాలగా ఉన్న ఎరువుల నిల్వలను మరి యు అమ్మకాలను పరిశీలించారు.

## సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- మంత్రాలయం గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ
- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



మంత్రాలయం, జూన్ 15, మనం న్యూస్ : గ్రామ / వార్డు సచివాలయాలలో సర్వీ సులను పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు సచివాలయ ఉద్యోగులు కషి చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో సచివాలయం -1 ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. కార్యాలయంలోని రికార్డ్స్, స్పందన ద్వారా వచ్చిన అర్జీలను మూమెంట్ రిజిస్టర్, వీధి దీపాలు సంబంధించి, మెయింటెనెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. బి.ఎల్.వో లను 6.బి రిపోర్ట్ 90 శాతం పైగా ఉండాలని సూచించారు. అనంతరం సచివాలయంకు వారిని గ్రామంలో ఉన్న చెత్త సేకరణ, శానిటేషన్ క్లీనింగ్, వారు వస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ప్రభావతమ్మ, సర్వేయర్ హరి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్







నందికొట్కూరు టౌన్, జూన్ 15, (మనం న్యూస్) : నందికొట్కూరు నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, పదోవతరగతి ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు సత్కార కార్యక్రమం ఎంఈవో ఫైజున్నిసా బేగం ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నడు లేని విధంగా... విద్యార్థలకు మెరుగైన విద్య అందించేందుకు అన్ని విధాలుగా సహకరించడం జరుగుతుందని అన్నారు. నాడు నేడు మన బడి క్రింద పాడుబడ్డ తరగతి గదులు పునరుద్ధరణ, నూతన తరగతి గదులు నిర్మిస్తున్నారని అన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా...మంచి పౌష్టికాహారం మెనూతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు.

నియోజకవర్గ స్థాయి 10వ తరగతిలో, ప్రథమ స్థానం సాధించిన పాములపాడు మండలం వేంపెంట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి దేశావత్ మౌన్యశ్రీ బాయ్ రూ.15,000 నగదు బహుమతి అందుకున్నారు. రెండవ స్థానం సాధించిన పాములపాడు మండలం ఎపి మాడల్ స్కూల్ విద్యార్థి పసుపుల వర్షిత్ రూ.10,000 నగదు బహుమతి అందుకున్నారు. మూడవ స్థానం సాధించిన కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి మీనిగ వివేకానంద రూ.5000 నగదు బహుమతి అందుకున్నారు. అదే విధంగా ఇంటర్మీడియట్ లో నాలుగు గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు. జూపాడుబంగ్లా ఎపి మాడల్ జూనియర్ కాలేజ్ ఎంపీసీ విద్యార్థిని కె.నందిని. పాములపాడు మండలం ఎపి మాడల్ జూనియర్ కాలేజ్ బై.పి.సి విద్యార్థిని యం.నాగరేణుక. పాములపాడు మండలం ఎపి మాడల్ జూనియర్ కాలేజ్ సి.ఈ.సి విద్యార్థిని కె.స్వాతి ముగ్గురు విద్యార్థినిలకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, ఎంపీడీవో పగిడ్యాల బి.వి రమణ, ఎంపిపి మురళీకష్ణ రెడ్డి, పగిడ్యాల జడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎమ్మార్వో రాజశేఖర్ బాబు, కౌన్సిలర్ వీరబొమ్మ రూపాదేవి, పగిడ్యాల ఎంపీపీ మల్లేశ్వరి, జూపాడుబంగ్లా ఎంపీపీ సువర్ణమ్మ, పగిడ్యాల సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, మిడ్తూరు ఎంఈవో మౌలాలి, పగిడ్యాల ఎంఈఓ పి.సుభాన్, నియోజకవర్గ స్థాయి స్కూల్ హెడ్మాస్టర్ లు, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ చక్రపాణి, వార్డు ఇంచార్జ్ వి.ఆర్ శ్రీను తదీతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్



ఆదోని, జూన్ 15, మనం న్యూస్ : రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విధిస్తున్న నిబంధనలను ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు బేకాతారు చేస్తున్నాయ ని, పాలకులు ఎందుకు స్పందించడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు నీలకంఠప్ప, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్ దోక లు ప్రశ్నించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 1 లో 29 నియమ నిబంధనలను ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు తుంగలో తొక్కుతున్నాయని ఆగ్రహ వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25% నిరుపేద విద్యార్థులకు సీట్లను కేటాయించాలని ఉన్న నిబంధనలను అనుసరించడం లేదన్నారు. వేసవి సెలవులు ముగియకుండానే అడ్మిషన్లను నిర్వహించడం, విద్యను వ్యాపారంగా మలుచుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు అధిక ఫీజుల దుస్థితి బారిన పడుతున్నారని విరుచుకుపడ్డారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో వస్తువులు లేకున్నా మల్టీకలర్ పాంప్లెట్స్‌తో తల్లిదండ్రులను ఆకర్షితులు చేసి అధిక సంపాదన ధ్యేయంగా ఎంచుకున్నారని విద్యాధికారులు నిద్రమత్తులో ఉన్నారని విరుచుకుపడ్డారు. ఏకంగా పాఠశాలలోనే పుస్తకాలు యూనిఫాం అమ్మకాలను కొనసాగిస్తున్న పాలకులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను పాటించే విధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రత్యేక నిలువుంచి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్, దేవిశెట్టి వీరేష్, మద్దిలేటి, నిషార్ అహ్మద్,మాణిక్యరాజు, రాము తదితరులు ఉన్నారు.

## గురుకులాల్లో మెరిసిన ఆణిముత్యాలు



జి సాయి వర్షిత



ఎస్ మాన్విత

ఆదోని, జూన్ 15, మనం న్యూస్ : పట్టణంలోని అర్ధగిరి పురపాలక ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు గురు కులాల్లో ప్రతిభ చాటుకున్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల (ఆరెకల్) పాఠశాలలో జి. సాయి వర్షిత, బాలయోగి గురుకుల (పత్తికొండ) పాఠశాలలో ఎస్ మాన్విత అను విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశానికి సీటు దక్కించు కోవడం జరిగింది. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మల్లికార్జున ఉపాధ్యాయులు వీర చంద్ర యాదవ్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి గురుకుల సీడ్స్ సంపాదించడం ప్రభుత్వ పాఠశాల మెరుగైన విద్యను అందిస్తున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, గీత, ప్రమీలమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పత్తికొండ, జూన్ 15, (మనం న్యూస్) : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ పరిధి లోని సీఎంఆర్ఎఫ్ ద్వారా 17 మంది లబ్ధిదారులకు 24 లక్షల 21 వేల విలువగల చెక్కులను గురువారం ఉదయం పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ పంపిణీ చేసారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి, క్రిష్ణగిరి తుగ్గలి, పత్తికొండ, మద్దికేర మండలాలలోని మొత్తం 17 మంది బాధితులకు పత్తికొండలోని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవ మ్మ స్వగహంలో 24 లక్షల 21, వేల విలువ గల చెక్కులను పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలోనికి రాని రోగాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం చేయడం జరుగుతుంది.అంతేకాకుండా అనేక రోగాలకు ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదవారి ఆరోగ్యానికి, జీవితాలకు అండగా నిలుస్తానని చెప్పిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాటకు కట్టుబడి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి ఆర్థిక బోరాసాని కల్పిస్తున్నాడని తెలిపారు. ఆరోగ్యశ్రీలో 2400కి పైగా రోగాలను చేర్చడం జరిగిందని, అంతేకాకుండా మిగతా రోగాలకు సీఎంఆర్ఎఫ్ నుండి సహాయమందించడం జరుగుతుందన్నారు. చెక్‌ను అందుకున్న లబ్ధిదారులు సీఎం వైఎస్ జగ న్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు

ఎమ్మిగనూరు, జూన్ 15, మనం న్యూస్ : అంగన్వాడీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు తాలూకా కార్యదర్శి బి. రాముడు డిమాండ్ చేశారు. గురువారం ఏపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక సిడిపిఓ కార్యాలయంలో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ కార్మికులకు గ్రాచుటి - పెన్షన్, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కనీస వేతనం కింద 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పును జగనన్న ప్రభుత్వం తుంగలో తొక్కి పెట్టారని విమర్శించారు. మహిళలకు పని భారం పెంచారని, ఇచ్చిన సెల్‌ఫోన్‌లు పని చేయడం లేదని చెప్పారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి యాప్‌లు తెచ్చి నెట్‌వర్క్‌లు లేక అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల వేధింపులు పెరగడం వల్ల అంగన్వాడీ కార్యకర్తలు అకస్మాత్తుగా చనిపోతున్నారని వాపోయారు. అంగన్వాడీ అక్కా చెల్లెమ్మలకు మాట ఇస్తున్నా, మా ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, మీరు ఎంత అడిగితే అంత కనీస వేతనం ఇస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలు పరిష్కరించాలని అడిగితే ఇళ్లకు పోలీసులను పంపి నిర్బంధించడం చూస్తున్నామని ఇలాంటి సంఘటనలు ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదని అన్నారు. ఇప్పటికైనా వెంటనే సెంటర్ల వద్ద తనిఖీలు ఆపాలని, లోకల్ అధికారుల పర్యవేక్షణలో జరిగేలా చూడాలని కోరారు. బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని, నాణ్యమైన సెల్ ఫోన్ లు ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అధికారికి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకురాళ్ళు బి. గోవర్ధనమ్మ, బి. పద్మ, ఎస్. నాగలక్ష్మి సెక్టార్ కార్యకర్తలు కె నాగేశ్వరమ్మ, ప్రభావతి, మేరీ, అక్తర్, తులసి, శైలజ, మల్లేశ్వరి, నాగమణి, లక్ష్మి, ప్రమీలమ్మ, పుష్పావతి, రామలింగమ్మ, గౌషియాబేగం, సరోజ, భాగ్యమ్మ, సిఐటియు నాయకులు రాజు పాల్గొన్నారు.

# రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలి



గోనెగండ్ల, జూన్ 15, (మనం న్యూస్) : పంట రుణాలు రైతులు సకాలంలో రిన్విల్ చేసుకోవాలని రీజనల్ మేనేజర్ ఎంఎస్ సూర్య ప్రకాష్‌లు అన్నారు. గురువారం గోనెగండ్ల మండల పరిధిలోని అలువాల గ్రామంలో భారతీయ స్టేట్ బ్యాంకు ఆధ్వర్యం లో రైతులకు, మహిళలకు, జిల్లాలో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమంలో భాగంగా అలువాల గ్రామంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ ఎంఎస్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంకు నందు బంగారు రుణాలు, పంట రుణాలు, పొదుపు మహిళలకు రుణాలు సకాలంలో రుణాలు రిన్విల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయాలకే 2లక్షల రూపాయల ప్రమాద భీమా లభిస్తుంది. మొత్తం పొదుపు 18సం, నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు మీ తరువాత మీ కుటుంబ సభ్యులకు భీమా లభిస్తుంది. ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలకే 2లక్షల రూపాయల భీమా లభిస్తుంది.మొత్తం పొదుపు 18సం, నుండి 50 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు దుర్ఘటన స్థాయి.వైకల్యం కూడా భీమా ఉంటాయి.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు, బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ సీ మేనేజర్ సురేంద్ర, గోనెగండ్ల మేనేజర్ టీ.నరేష్ బాబు, ఫీల్డ్ ఆఫీసర్, రామచంద్రుడు, క్లార్క్ మాచాని రాఘవేంద్ర, బీసీలు, ప్రతాఫ్, నరసన్న, మిన్నల్లా, భాషా, మల్లేష్, బడేసా నాయుడు, అక్బర్‌లు, బ్యాంకు సిబ్బంది, రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార సభ జయప్రదం చేయండి



నందికొట్కూరు టౌన్, జూన్, 15, (మనం న్యూస్) : నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని కాన్సిరాం సర్కిల్ నందు గురువారం రాజ్యాధికార సభ కరపత్రాలను విడుదల చేస్తూ 'నోట్ల రాజ్యాన్ని కులుద్దాం ఓట్ల రాజ్యాన్ని సాధిద్దాం' అనే నినాదంతో జూన్ 19వ తేదిన మదనపల్లిలో జరిగే రాజ్యాధికార సభను జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్చార్జి ఎల్. స్వాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లా డుతూ.. రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు అందుకు విరుద్ధంగా అగ్రకుల మనువాద పార్టీల నాయకులు అక్రమంగా సంపాదించిన నోట్లతో పేద ప్రజల ఓట్లను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చి అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ రాజ్యాంగంలో పొందపరిచిన ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకంగా పరిపాలిస్తూ సామాజికంగా, ఆర్థికంగా బహుజనులను మరింత వెనుకబాటు తనాన్నికి అగ్ర నాయకులు గురి చేస్తున్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేర్కొన్న దేవాలయాల లాంటి చట్టసభల్లో వీళ్ళు దయాళ్లాగా తిష్టవేసి తమ కులాలు మాత్రమే లబ్ధి పొందే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలను బహుజన సమాజాన్ని అణిచివేస్తూ అభివద్ధికి ఆమడ దూరంలో ఉండేటట్టు చేస్తున్నారు. ఇలాంటి అగ్రకుల మనువాద పార్టీల కు ఓట్లు వేసి గెలిపిస్తే మన జీవితాలను నాశనం చేసుకుంటున్నామని, ఇకనైనా బహుజనులు గుర్తించి తదుపరి బహుజన రాజ్యాధికారం కోసం కషి చేయాలని దానిలో భాగంగానే ఈనెల 19వ తేదీన మదనపల్లిలో జరిగే బహుజన రాజ్యాధికార సభ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు. థామస్, మధుశేఖర్, ప్రకాశం, మోజేసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా కప్ షెడ్యూల్ ఇదే..

## ఒకే గ్రూపులో భారత్, పాకిస్తాన్.. ఫ్యాన్స్‌కు పండగే!



చాలా వివాదాల తర్వాత ఆసియా కప్ 2023కి ముహూర్తం ఖరారైంది. ఈ టోర్నీ ఆతిథ్య హక్కులను పాకిస్తాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ దేశానికి తమ జట్టును పంపించడం కుదరదని బీసీసీఐ తేల్చి చెప్పింది. భారత్, పాక్ మధ్య సంబంధాలు బాగలేని ఈ తరుణంలో టీమిండియాను భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్ పంపడం కుదరదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో చాలా గొడవ జరిగిన తర్వాత పాకిస్తాన్ కొత్త ఆలోచన చేసింది. ఈ టోర్నీని హైబ్రీడ్ మోడల్లో నిర్వహిస్తామని, కొన్ని మ్యాచులు తమ దేశంలో నిర్వహించి, మరికొన్నింటిని యూఏఈలో ఏర్పాటు చేస్తామని తెలిపింది. దీనిపై కూడా బీసీసీఐ అంత ఆసక్తి చూపలేదు. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ), బీసీసీఐ మధ్య చాలా గొడవ జరిగింది. ఆ దేశ మాజీలు, ఈ దేశ మాజీలు కూడా ఈ విషయంపై రకరకాల కామెంట్లు చేశారు. ఇలాంటి సమయంలో హైబ్రీడ్ మోడల్కు ఆమోదం తెలుపుతున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) తాజాగా ప్రకటించింది. అయితే పాక్ ఆవల జరిగే మ్యాచులను యూఏఈలో కాకుండా శ్రీలంకలో నిర్వహించాలని షరతు పెట్టింది. దీనికి పీసీబీ కూడా ఆమోదం తెలిపింది. దీంతో ఇప్పుడు ఆసియా కప్ షెడ్యూల్ను ఏసీసీ ప్రకటించింది. దీని ప్రకారం, ఆగస్టు 31న ఈ టోర్నీ మొదలవుతుంది. సెప్టెంబరు 17 వరకు ఈ మ్యాచులు ఉంటాయని తెలిపింది. ఈ టోర్నీలో మొత్తం 6 జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ ఆడుతున్నాయి. నేపాల్ తొలిసారి ఈ టోర్నీ ఆడేందుకు అర్హత సాధించింది. వీటిని రెండు గ్రూపులుగా విడగొడుతారట. ఈ రెండు గ్రూపులలో టాప్-2 స్థానాల్లో నిలిచిన జట్లు.. టోర్నీలో ముందడుగు వేస్తాయి. ఒక గ్రూప్లో భారత్, పాకిస్తాన్, నేపాల్ ఉండగా.. మరో గ్రూపులో డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ఉన్నాయి. మొత్తం 13 మ్యాచులు జరిగే ఈ టోర్నీలో కేవలం నాలుగు మ్యాచులే పాకిస్తాన్లో జరుగుతున్నట్లు తెలుస్తోంది. మిగతా 9 మ్యాచులకు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. ఏడాది చివర్లో వన్డే వరల్ కప్ ఉన్న నేపథ్యంలో ఆసియా కప్ మ్యాచులు కూడా వన్డే ఫార్మాట్లోనే జరగనున్నాయి.

# మరో క్రిప్టిక్ పోస్ట్ పెట్టిన కోహ్లీ..

ఆసీస్‌తో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత జట్టు చిత్తుగా ఓడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి చాలా మంది మాజీలు, ఫ్యాన్స్ అందరూ టీమిండియాను తిట్టిపోస్తున్నారు. అసలు సిసలు మ్యాచుల్లో చేతులెత్తేయడం భారత జట్టుకు అలవాటైపోయిందని విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీపై కూడా విమర్శలు వస్తున్నాయి. అతను అవుటైన విధానాన్ని అంద రూ తప్పుబడుతున్నారు. జట్టు చాలా కష్టాల్లో ఉండగా ఆఫ్స్టంప్ ఆవల పడిన బంతిని ఆడబోయిన కోహ్లీ పెవిలియన్ చేరాడు.

# బుమ్రా రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్..

### ఆ టోర్నీలో బుమ్రా, అయ్యర్ ఆడతారట!



భారత క్రికెట్ అభిమానులకు శుభవార్త. టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా రీ ఎంట్రీ డేట్ ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది. ఈ స్టార్ ప్లేయర్ వెన్నుగాయంతో చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. గతేడాది ఆసియా కప్కు ముందు గాయం నుంచి కోలుకున్నట్లే కనిపించిన బుమ్రా.. ఆసీస్తో సిరీస్లో నొప్పితో విలవిల్లాడాడు. దీంతో అతను ఆసియా కప్ టీ20, టీ20 వరల్ కప్ రెండూ ఆడలేదు. ఆ తర్వాత జరిగిన శ్రీలంక, కివీస్ సిరీసులకు కూడా దూరంగానే ఉన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, ఐపీఎల్ 2023, డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా ఆడలేదు. ఈ నెల మార్చిలో న్యూజిల్యాండ్లో శస్త్రచికిత్స చేయించుకున్న అతను.. నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్నాడు. అతనితోపాటు టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ కూడా అక్కడే ఉన్నాడు. అతను కూడా వెన్నునొప్పితో ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్టులో అతను ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. అనంతరం లండన్లో శస్త్రచికిత్స చేయించుకున్న అయ్యర్ కూడా ఎన్సీయేలోనే ఉన్నాడు. వీళ్లిద్దరూ వేగంగా కోలుకుంటున్నట్లు ఎన్సీయే ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. బుమ్రా, అయ్యర్ ఇద్దరూ కోలుకుంటున్నారని, అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది ఆగస్టు 31న ప్రారంభమయ్యే ఆసియా కప్లో వీళ్లిద్దరూ ఆడే అవకాశం ఉందని తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం బుమ్రా తన సోషల్ మీడియాలో క్రికెట్ షూస్ ఫొటో షేర్ చేశాడు. అప్పటి నుంచే అతను మళ్లీ బౌలింగ్ మొదలు పెట్టినట్లు వార్తలు వినిపించాయి. బుమ్రా, అయ్యర్ కనుక జట్టుతో చేరితే వన్డే వరల్ కప్లో భారత జట్టు బలం రెట్టింపు అవుతుందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. బుమ్రా లేకపోవడం వల్లనే టీ20 వరల్ కప్, డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత్ ఓడిపోయిందనే వాళ్లు కూడా చాలా మందే ఉన్నారు. మరి వీరి పునరాగమనంతో అయినా భారత జట్టు తలరాత మారుతుందేమో చూడాలి.



# నా ప్లేస్‌లో రహానే అయితే ఓకే.. విజయ్ శంకర్‌ను ఎలా ఆడిస్తారు?

## అంబటి రాయుడు

ఇటీవల అన్ని రకాల క్రికెట్కు గుడ్ బై చెప్పేసిన టీమిండియా వెటరన్, ఐపీఎల్ స్టార్ అంబటి రాయుడు సంచలన విషయాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒక ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్లో జరిగిన ఎన్నో విషయాల గురించి రాయుడు మాట్లాడాడు.వీటిలో 2019 వరల్ కప్ జట్టులో అతన్ని సెలెక్ట్ చేయకపోవడం కూడా ఒకటి. ఆ వరల్ కప్కు ముందు టీమిండియా నాలుగో స్థానంలో రాయుడు చక్కగా రాణించాడు. అయితే సరిగ్గా టోర్నీకి ముందు జరిగిన రెండు, మూడు మ్యాచుల్లో ఫెయిలయ్యాడు. అంతే వరల్ కప్ ఆడే జట్టులో అతన్ని ఎంపిక చేయలేదు. తనకు ఈ విషయం తెలిసి షాకయ్యానని చెప్పిన రాయుడు.. కావాలనే తనను ఎంపిక చేయలేదంటూ పరోక్షంగా అప్పటి చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రస్సా ఆరోపణలు చేశాడు. అలాగే తన స్థానంలో విజయ్ శంకర్ను ఆడించడంపై కూడా రాయుడు ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. 'నన్ను తప్పించినప్పుడు అజింక్య రహానే వంటి ఆటగాళ్లను సెలెక్ట్ చేస్తే అర్థం చేసుకోవచ్చు. అనుభవం, సీనియారిటీ ఉన్న ప్లేయర్ను ఎంపిక చేస్తే అక్కడ అసలు చర్చే లేదు. అందరూ భారత్ గెలవాలనే అనుకుంటారు కదా. అసలు నన్ను ఎందుకు సెలెక్ట్ చేయలేదనే కారణం కూడా ఎవరికీ తెలీదు. ఆ సెలెక్ట్ చేసిన వాళ్లే అది చెప్పాలి' అన్నాడు. అందరూ విజయ్ శంకర్ను విమర్శించారని, కానీ తనకు మాత్రం అతనిపై ఎలాంటి కోపం లేదని రాయుడు చెప్పాడు. 'విజయ్ శంకర్ ఏం చేస్తాడు చెప్పండి. తన ఆట తను ఆడుకుంటూ ఉన్నాడు విజయ్. అసలు అతన్ని ఎలా సెలెక్ట్ చేశారో అర్థం కాలేదు. ఆరు, ఏడో నంబర్లో ఆడే ప్లేయర్ను సడెన్గా నాలుగో స్థానంలో ఆడటానికి ఎలా సెలెక్ట్ చేస్తారు? అది వరల్ కప్ అనుకున్నారా? లేదంటే లీగ్ మ్యాచ్ అనుకున్నారా?' అని ప్రశ్నించాడు.



# మళ్లీ తల్లి కాబోతున్న కాజల్!

మనం సినిమా manamcinema

బ్యూటిఫుల్ హీరోయిన్ అందాల చందమామ కాజల్ అగర్వాల్ ఒకప్పుడు సౌత్ ఇండియాను అందంతో చక్రం తిప్పింది.. అస్సలు గ్యాప్ లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వచ్చింది.. అయితే ఈ అమ్మడు తెలుగు, తమిళ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది.. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే ముంబైకి చెందిన వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లూను వివాహం చేసుకోబోతున్నట్లు ప్రకటించింది. చెప్పినట్లుగానే గౌతమ్ కిచ్లూతో కరోనా సమయంలో ఏడడుగులు వేసింది.. ఆ తర్వాత ఏడాదికి పైగా సినిమాలకు దూరంగా ఉంది.. ఓ బిడ్డకు తల్లి కూడా అయ్యింది.. కాజల్-గౌతమ్ కిచ్లూ దంపతులు తమ ముద్దుల తనయుడికి నీల్ కిచ్లూ అంటూ నామకరణం కూడా చేశారు. బిడ్డ పుట్టిన నాలుగు నెలలకే కెరీర్ పై ఫోకస్ పెట్టిన కాజల్.. మళ్లీ ఫిట్ గా మారి సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటోంది.. గతంలో అంత జోరుగా అవకాశాలు దక్కకపోయినా కూడా .. సీనియర్ హీరోల సరసన నటించే అవకాశాలను అందుకుంటుంది.. ప్రస్తుతం తెలుగులో కాజల్ అగర్వాల్ బాలకృష్ణ సరసన భగవంత్ కేసరి సినిమాలో నటిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల కీలక పాత్ర పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం దసరా కానుకగా విడుదల కానుంది. అలాగే కోలీవుడ్ లో కమల్ హాసన్ తో ఋఇండియన్ 2ఋలో నటిస్తోంది.. ఈ సినిమా కూడా దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుంది.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇది ఇలా ఉండగా.. ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.. అదేంటంటే.. కాజల్ రెండోసారి ప్రెగ్నెంట్ అయిందట. భర్త గౌతమ్‌కు పిల్లలంటే చాలా ఇష్టమట. అందుకే నీల్ తర్వాత మరొక బిడ్డను కనాలని కాజల్ భావించిందట. ఇక నీల్ కు ఏడాది నిండటంతో కాజల్ మళ్లీ గర్భం దాల్చిందని నెట్టింట ఓ న్యూస్ వైరల్ గా మారింది.. అలాగే ఇక సినిమాలకు కూడా ఫుల్ స్టాప్ పెడుతున్నట్లు వార్తలు కూడా మరోవైపు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి.. అందుకే ఉన్న సినిమాలను త్వరగా పూర్తి చెయ్యాలనే ఆలోచనలో ఉందట.. కొత్త సినిమాలకు సైన్ కూడా చెయ్యలేదు.. మరి ఇందులో నిజమేంత ఉందో తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చెయ్యాల్సిందే..

# జై హనుమాన్.. ఆదిపురుష్ థియేటర్లలో..

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ రాముడిగా చేస్తున్న లేటెస్ట్ మూవీ ఆదిపురుష్. ఈ సినిమా జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు రూ.600 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టు గానే ట్రైలర్, సాంగ్స్ ఉండటంతో సినిమాను చూసేందుకు ఆడియన్స్ ఎగబడుతున్నారు. ఇక ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో.. ఆదిపురుష్ ప్రదర్శిస్తున్న ప్రతీ థియేటర్‌లో, ప్రతీ షో కి ఒక సీట్ ను హనుమాన్ కోసం వదిలేయాలని యూనిట్ సూచించిన సంగతి తెలిసిందే. దీనికి ఆడియన్స్ నుండి కూడా భారీ స్పందన వచ్చింది. ఇక తాజాగా హనుమాన్ కోసం ఏర్పాటు చేసిన ఒక సీట్ నెట్టింట వైరల్ గా మారింది. ఈ ఫొటోలో సినిమాలో హాల్ ఒక సీట్ పై హనుమంతుని రూపం ఉన్న శాలువా కప్పి ఉంది. ఇది ఆదిపురుష్ సినిమా ప్రదర్శనలో భాగంగా హనుమాన్ కోసం వదిలేసినా సీట్ అంటూ తెగ ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ ఫోటో కాస్తా క్షణాల్లో వైరల్ గా మారింది. అంతేకాదు హనుమంతుని పక్క సీటు కోసం కూడా చాలా డిమాండ్ ఏర్పడింది. ఇందుకోసం వేళల్లో ఖర్చు చేస్తున్నారు ఆడియన్స్.



# ప్రెగ్నెన్సీ అని చెర్రీకి చెప్పా.. అలా చేయొద్దన్నాడు : ఉపాసన



మోస్ట్ బ్యూటీఫుల్ కపుల్స్లో ఒకరు. ఈ జంటకు పెళ్లయిన 11 ఏళ్లకు మొదటి బిడ్డకు స్వాగతం పలకనున్నారు. త్వరలోనే ఉపాసన బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ సందర్భంగా చాలా ఏళ్ల తర్వాత మెగా ఇంట్లో సందడి నెలకొంటోంది. గతేడాది డిసెంబర్లో ఉపాసన గర్భం ధరించినట్లు అధికారికంగా వెల్లడించింది మెగా ఫ్యామిలీ. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఉపాసన తన భర్త రామ్ చరణ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. అంతే కాకుండా ప్రెగ్నెన్సీ గురించి చెప్పినప్పుడు చెర్రీ ఎలా రియాక్ట్ అయ్యాడో వెల్లడించింది. ఉపాసన మాట్లాడుతూ.. 'నాకు ప్రెగ్నెన్సీ వచ్చిందని అనుకుంటున్నా అని చెర్రీతో చెప్పా. ఆ విషయం చెప్పగానే.. దీనిపై ఎక్కువగా ఎగ్జైట్ అవ్వకు, ప్రశాంతంగా ఉండు. ఒకసారి మనం పరీక్షలు చేయిద్దాం. ఆ తర్వాత అన్ని పరీక్షల్లో బాగానే ఉందని తెలిశాకే చెబుదాం. అప్పుడే సంబరాలు చేసుకుందామని చెప్పాడు. అందుకే నేను రామ్ని ఎక్కువగా ఆరాధిస్తా. అతని వల్లే నా జీవితంలో ఇంత ప్రశాంతంగా, మరింత ఉత్సాహం గా ఉన్నా. నా భావాలను వ్యక్తపరచడం నాకు చాలా ఇష్టం. చెర్రీ తనదైన శైలిలో ఏ పనైనా ప్రశాంతంగా చేస్తాడు.' అని అన్నారు. ఆ తర్వాత ప్రెగ్నెన్సీ విషయాన్ని ఉపాసన, చెర్రీతో చిరంజీవి కుటుంబ సభ్యులు డిసెంబర్లో రివీల్ చేశారు. అనంతరం హైదరాబాద్, దుబాయ్లలో ఉపాసనకు బేబీ షవర్ వేడుక నిర్వహించారు. కాగా.. రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ తర్వాత శంకర్ దర్శకత్వంలో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు గేమ్ ఛేంజర్ టైటిల్ ఖరారు చేయగా.. బాలీవుడ్ భామ కియారా అద్వానీ జంటగా కనిపించనుంది. ఆర్ఆర్ఆర్ తర్వాత నటిస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.